ఈ ప్రాంతములో రైతులు ఎక్కువగా పెట్టు వ్యవసాయమునకు ఆదరవిచ్చినవారు. అందువల్ల జొన్న రతిరత ఆహార పంటలలో వాణిజ్య పంటలైన నువ్వులు, కనుమలను వేసి కొనటమను అలవాటుగా వస్తున్నది. వీటిపై కట్టవలసిన రెవిన్యూ కొన్ని రెక్కలను అధికారులు సరిగ్గానే వేశారు. కాని మండల ఆర్.డి.ఒ. ఈ పెట్టులోపాటుగా వాణిజ్య పంటలపై అదనముగా సన్న విధించవలసిరదని ఆదేశించారని, ఈ రీత్యా మొత్తం రెండు సన్నల లక్ష్యం రూపాయిలు మేర రైతులనుండి అధికారాన్ని విని యోగించి నిష్కర్షగా వసూలు చేశారని శ్రీ పట్వారి ఆరోపించారు.

గజేలు, సిద్దిపేట, వాదాయనేద తాలూకాలలో లేకుండా ఈ ఒక్క తాలూకాలో ఇట్లా వసూలు చేయటానికి వల్లబడ్డానైన అధికారులు నిమిత్తం దర్యాప్తు జరిపించాలని శ్రీ పట్వారి కోరారు.

10 కోట్లతో హరిజనులకు ఇళ్లు కట్టించినతీరుపై దర్యాప్తుకు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 21 : హరిజనులకు ఇళ్లు కట్టించేందుకు రు. 10 కోట్లు ఖర్చు పెట్టామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోడం పెద మోసం. ఈ కట్టించిన ఇళ్లు నివాస యోగ్యమైనవి కానే కావు. హరిజనులను ఊరికి సమీపంనుంచి తరుచేసి దూరంగా ఉంచేందుకు వీలుగా ఈ ఇళ్లను గ్రామానికి దూరంగా కట్టించారు. హరిజన సంక్షేమం పేర ఖర్చులున్న డబ్బు చాలా భాగం కాంగ్రెస్ వాయకుల అభిమానులైన సిద్ధదరాలీలు స్వాహా చేశారు. కుక్క గొడుగుల్లా పుట్టుకొచ్చిన హరిజన సంక్షేమ సంఘాలు ఈ నిధులు చాలావరకు కేటాయించబడ్డాయి. హరిజన బలహీనవర్గాల సంక్షేమంపేర ఈ సంఘాలు జరుపుతున్న కార్యకలాపాలు ఉన్నతాధికార సంఘంచేత నిశీలన జరిపించాలని రాష్ట్ర జనతాపార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగారు లక్ష్మణ్, శ్రీ తుర పాటి సత్యనారాయణ సమష్టిగా రాష్ట్ర నేతలు శ్రీ శారదా సు ఇర్డికి గురువారంనాడు సమర్పించిన విజ్ఞాపనపత్రంలో కోరారు.

ఈ హరిజనులందరి పాత ఇళ్లు విడిచి కొత్త ఇళ్లకు పోయారు. అవేమో బాగా పాడయి సిద్ధంగా ఉన్నాయి. అదే సరిగ్గా వారికి నివాస యోగ్యంకాదు పాత చోటనే వారు తెలియ చేశారు. వాటిని వెంటనే బాగుచేసే పని భారీ ఎత్తున ప్రారంభించాలని అర్థించారు. వారిచ్చిన వినతిని వసూళ్లను తాత్కాలికంగా ఆపు చేయాలని కోరారు.

చాలా చోట్ల హరిజనులు, బలహీనవర్గాల ఇళ్ల స్థలాల సమస్యలేదు అని ప్రభుత్వ సేకరణ కార్యక్రమాలు స్థానిక రాజకీయం పని నిలిచిపోయాయి. ఈ చోటంతాలను నివారించి వెంటనే జరిగేటట్లుగా ఇళ్లకు కార్యక్రమం చేపట్టనిచోట్ల వెంటనే దాన్ని ప్రారంభించాలన్నారు.

వీరికి జరుగుతున్న అన్యాయాలలో మరొకటి ఉద్యోగాలలో రిజర్వేషన్ నిబంధనను "అగిన అభ్యర్థులు లేరన్న" సాకుతో పాటించకపోడం—గేటా ఎందరో ఈ కులాల విద్యార్థులు విద్యా సంస్థల్లో వివిధ విద్యలలో ఉత్తీర్ణులై బయటకు వస్తున్నారు. ఈ పాకులో వారికి ఉద్యోగావకాశాలివ్వడం నిచారకరం. ఈ నిబంధన పాటించని సంస్థల్యాను గురించి వచ్చే నివేదికలు పరిశీలించేందుకు రాష్ట్ర సెక్రటేరియట్‌లో ఒక విభాగం ప్రారంభించారు. నిబంధనను ఉల్లంఘించిన అధికారులను తగు విధంగా శిక్షించాలని అని అర్థించారు.

రాష్ట్రంలో భూమిదాహం అధికం.

భూములులేని పేదవారికి 10 లక్షల ఎకరాల మిగులు భూమిని పంచిపెడతామని రాష్ట్ర ప్రభుత్వం కన్ని సంవత్సరాల క్రితం ప్రకటించింది. భూసంస్కరణలు అమలులోకి వచ్చి మూడేండ్లయింది. అయితే వాటిని సక్రమంగా అమలు జరిపి మిగులు భూమిని సంపాదించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ పట్టం అమలు కాకుండా జాగుచేసేందుకు మిగులు భూముల పట్టాలు తెచ్చేందుకు పిర్యాదులు ఎక్కువ అయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసలు కేసులు వాటిలో పరిష్కారం కాకుండా ఉన్నాయి అని తెలియచేయబడింది. అధికారులైన లేబ్యునళ్ల అధికారులను తొలగించి పరిష్కారంకాకుండా పున్న కేసులను త్వరగా పరిష్కరించాలి. ఇంతకు మందే భూములు కేటాయించిన వారికి పట్టాలివ్వాలని కోరారు.

పెద్దాయం కులాలు, బలహీనవర్గాలకోసం పెద్దాయం పథకాలు ప్రారంభించి పెద్దపెద్దవాళ్లు ఇచ్చుకోక పోయినట్లయితే, బలహీనవర్గాలకు అప్పు ఇవ్వడానికి ప్రాధాన్యం ఇవ్వాలని అర్థించారు.

పాలకులు, బలహీన వర్గాల్లో అత్యాచారాలు రాష్ట్రంలో పెరిగిపోతున్నాయి. ఎటీలో ఒక కేసుకు పన్నికల తర్వాత ఇలాంటి వాటికి వారం పార్టీ కారణమని పాలక పక్షం నిందిస్తోంది. ఇందుకు గ్రామాలలోని కాంగ్రెస్ నేతలను పురికొల్పుతోంది. అసలు కేసులు వారే కారణం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి సమస్యలను కటినంగా అణచివేయాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో బంగారం, వెండి ధరలు

హైదరాబాద్ మే 21 —

బంగారం తులం

కొనుగోలు ధర రు. 645 —

,, అమ్మకపు ధర రు. 650—00

వెండి కిలో

కొనుగోలు ధర రు. 1220—00

,, అమ్మకపు ధర 127[illegible]—00

,, 10 గ్రాములకు ధర 13 00

బొంబాయిలో

బొంబాయి, మే 21 : ఈ రోజు కొనుగోలు ధరలు ఇలా వున్నవి

వెండి (కిలో) రూ. 1225—00

స్టాండర్డ్ బంగారం (10 గ్రా.) రూ. 589—00

మే 21 1865—00

,, జూన్ రు. 1915—00

కలకత్తాలో

వెండి కొనుగోలు 1240—00

యూనిట్ ట్రస్ట్

కలకత్తా, మే 21 1977

యూనిట్ స్కీమ్ అమ్మకపు ధరలు ఈ రోజు సాయంత్రం 3 గంటలకు ప్రకటించబడినవి. కొనుగోలు 29.70 రూ., కొనుగోలు ధర 121.10 [illegible] అమ్మకాలు తాత్కాలికంగా ఆపేశారు.

అందోలు తాలూకాలో శిస్తు వసూళ్లపై దర్యాప్తుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేకరి)

జోగిపేట, మే 20: అత్యవసర పరిస్థితి కాలములో రేషను సరుకు మూలాలా లక్షలాది రూపాయలు పెరగబల్లా అందోలు తాలూకాలో నూడ జరిగినదని జోగిపేట తాలూకా జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ వి.ఎస్. పట్వారి ఇటీవల ప్రధాని మురార్జీ దేశాయికి పంపిన ఒక విజ్ఞాపన పత్రములో తెలియచేస్తూ, ఆ పత్రము ప్రతులు పత్రికా విలేకరులకు నూడ ఇచ్చారు.

కుటుంబ నియంత్రణ లక్ష్యాలు సాధించడములో పిల్లల లేదనిరాకేశాకలంగాలు, (పెళ్లి కానివారికి గానీ శస్త్ర చికిత్సలు బలవంతగా చేశారని, రదితరు కార్యక్రమాలను నిర్వహించడములో రెవిన్యూ అధికారులు విచక్షణా రహితంగా ప్రవర్తించారని శ్రీ పట్వారి ఆరోపించారు.

ఈ ప్రాంతములో రైతులు ఎక్కువగా పెట్టు వ్యవసాయమునకు ఆదరవిచ్చినవారు. అందువల్ల జొన్న రతిరత ఆహార పంటలలో వాణిజ్య పంటలైన నువ్వులు, కనుమలను వేసి కొనటమను అలవాటుగా వస్తున్నది. వీటిపై కట్టవలసిన రెవిన్యూ కొన్ని రెక్కలను అధికారులు సరిగ్గానే వేశారు. కాని మండల ఆర్.డి.ఒ. ఈ పెట్టులోపాటుగా వాణిజ్య పంటలపై అదనముగా సన్న విధించవలసిరదని ఆదేశించారని, ఈ రీత్యా మొత్తం రెండు సన్నల లక్ష్యం రూపాయిలు మేర రైతులనుండి అధికారాన్ని విని యోగించి నిష్కర్షగా వసూలు చేశారని శ్రీ పట్వారి ఆరోపించారు.

గజేలు, సిద్దిపేట, వాదాయనేద తాలూకాలలో లేకుండా ఈ ఒక్క తాలూకాలో ఇట్లా వసూలు చేయటానికి వల్లబడ్డానైన అధికారులు నిమిత్తం దర్యాప్తు జరిపించాలని శ్రీ పట్వారి కోరారు.

హోమియోపతి గంధములు

హోమియోపతి వైద్య, విజ్ఞాన (ప్రతుల స్కీమ్‌లో సెంబరు గారి వైద్య గ్రంథములు పొందండి.

రమణ రమక్షణ హోమియో సోర్స్, చీరాల—523155. (ప్రకాశం జిల్లా.

వాయిదాలపద్ధతిపై ట్రాన్సిస్టరు

రెండు రు. 5/— చొప్పున వాయిదాల పద్ధతిలో 4 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ కార్బబుల్ (ట్రాన్సిస్టర్ రేడియో ఎడ్జిగ్రామోఫోను ఎరియల్ ఇయర్ ఫోను ఒక్కటి ఖరీదు రు. 180/—.

SUPREME TRADERS (AP)
Old Lajpatrai Market, Delhi-6

గంటల పంచాంగం

1977 మే 22 ఆదివారం

శ్రీశుభకృత్ సంవత్సరం సౌరం. జ్యేష్ఠ, శుక్ల పక్షమి సా. 5—37, ఆర్ద్రా ఉ. 6—13 వర్జ్యం సా. 7—24 నుం 9—10 కు.

1977 మే 23 సోమవారం

శుక్ల పంచమి సా. 7—13 పునర్వసు సా. 8—36, వర్జ్యం సా. 5—15 నుం 6—59 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1988 — 1972)

ఆంధ్రపత్రిక

శ్రీశుభకృత్ సంవత్సరం
సౌరం జ్యేష్ఠ మాసం తన మకరంలోకి వచ్చినది: దానికి పేరు మకరమాసం
మకరమాసం 30వ రోజు ధర్మ పత్నులెక్కిన్నే.
మహాభారతము

శ్రీశుభకృత్ సం. జ్యేష్ఠ, శుక్ల పక్షమి
ఆదివారం

ముఖ్యమంత్రి మీద ఆరోపణలవిచారణ

అవినీతి ఆరోపణలకు విందరో రాజకీయ నాయకులు—చిన్నవారూ, పెద్దవారూకూడా—గురి అవుతూనే ఉంటారు. భారతదేశంలో, ఇటీవలి కాలంలో శ్రీయుతులు పట్నాయక్, కృష్ణమీనన్, కైరాన్, మాలవీయ అవినీతికి పాలుపడిన వారుగా పేర్కొనబడిన ప్రముఖులలో కొందరు. ద్రావిడ మున్నేట్ర కళగం ప్రభుత్వాన్ని నిర్వహిస్తూ వచ్చిన శ్రీ కరుణానిధికి వ్యతిరేకంగా చెలరేగిన ఆరోపణలు కొంతకాలం నివబడిన తరువాత సర్కారియా సంఘం విచారణ జరిపి తేలును కున్న సమాచారానికి కావలసినంత ప్రచారం లభించింది. దీని ఫలితంగా ఇటీవల జరిగిన లోక్‌సభ నిన్నికలలో ద్రా. ము. క. బాగా వోడిపోయిందని కొందరి నమ్మకం. అయితే భారత దేశంలో ఏదో ఒక రకంగా అవినీతి ఆరోపణలకు గురైన తరువాత విచారణకుకూడా గురిఅయిన వారు రాజకీయాలనుంచి నిష్క్రమించా రవడానికి వీలులేదు. శ్రీయుతులు పట్నాయక్, మాలవీయ మొదలైన వారి చరిత్రలు దీనిని నిరూపిస్తున్నాయి. అనేలు ప్రభుత్వం నిర్వహించే పాత్ర ఎంతో ముఖ్యమైనదిగా ఉన్నప్పుడు అధికారంలో ఉన్నవారు నివరయినా ఆరోపణలకి గురి కావచ్చునని పిస్తుంది. 1975 జూన్‌లో హటాత్తుగా శ్రీమతి గాందీ నిన్నికల కేసు తీర్పు ఆమెకు వ్యతిరేకంగా వెలువడిన తరువాత అమలులోకి వచ్చిన అత్యవసరపరిస్థితికాలంలో కొందరు తమకి అప్పటికే ఉన్న అధికారాలని మరింత దుర్వినియోగం చేసినట్లు ఇప్పుడు చెప్పబడుతోంది. అధికారంలో ఉన్నవారికి వ్యతిరేకమైన విమర్శ వెలువడటానికి అవకాశం లేకపోతే అవినీతి ఆరోపణలకి వీళ్ళు తక్కువగా ఉంటాయి. వాక్స్వాతంత్ర్యం ఎంత అవసరమో ఇటువంటి సందర్భాలలో బాగా తెలుస్తుంది.

ఉత్తరాది రాష్ట్రాలలోనిమర్జన్సీ లేక అత్యవసర పరిస్థితి కాలంలో జిన్నో అన్యాయాలు జరగడంవల్లనే కాంగ్రెసువారు అక్కడ వోడిపోయారని ఇప్పుడు వీందరో అంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ఇన్ని అన్యాయాలు జరుగలేదు కనుకనే ఇక్కడ కాంగ్రెస్ బాగా గెలిచిందనికూడా చెప్పబడుతోంది. అయితే దక్షిణాది రాష్ట్రాలలో పయితం చెడుపనులు జరిగాయనడానికి ఉదాహరణంగా ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల మరణాలు, కేరళలో విద్యార్థులు కొందరి కష్టాలు పేర్కొనబడుతున్నాయి. విచారణలు నిటువంటి అన్యాయాలని బయటికి లాగ గలుగుతాయో చెప్పటం కష్టంకాని తొందరపడి అధికారంలో ఉన్నవారు తమమీద తామే విచారణ జరిపించుకోవటం, ఆరోపణల పరిమాణాలని గుర్తించకుండా విచారణని మొదలుపెట్టటంవలన జనంలోకొందరికాతుకాన్నిసంతృప్తి పరిచి నట్లవుతుందేతప్పచేరేప్రయోజనాలు ఉండకపోవచ్చు. అత్యవసర పరిస్థితి కొనసాగినంతకాలం అధికారంలో ఉన్న వారందరూ ఎక్కువ తక్కువలలో అప్పుడు జరిగిన వాటికిబాధ్యతను స్వీకరించవలసిందే. అవినీతి అన్నది కేవలం ధనార్జనకి సంబంధించిన కొన్ని అక్రమ చర్యలకి పరిమితంఅయి ఉండదు. ముఖ్యమంత్రి శ్రీ బింగళరావుమీద వచ్చిన అవినీతి ఆరోపణల విచారణ పూర్తి కాకముందే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఎన్నో రాక తప్పవు.

వేదపండితులకు ఉపకార వేతనాలు: టి. టి. డి. తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: వేద అధ్యయనానికి ప్రోత్సాహం ఇవ్వడానికి వేద పండితులకు నెలనెలా ఉపకార వేతనాలు ఏర్పరచి ఆంధ్ర ప్రదేశ్‌లో వేద రక్షణ పథకాన్ని అమలు చెయ్యడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి శుక్రవారం తీర్మానించారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. పురుషోత్తమ నాయుడు ఈ నిర్ణయం జరిగినప్పుడు తిరుమలలోనే ఉన్నారు. సమావేశానికి శ్రీ చెలికాని ఆన్నారావు అధ్యక్షత వహించారు. కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ కె. ఎస్. రాజగోపాలరాజు ఈ సమావేశానికి హాజరై ఉన్నారు. వేద రక్షణ పథకం ప్రకారం ఘనపాఠీలకు నెలకు 500 రూపాయల చొప్పున క్రమపాఠీలకు నెలకు 200 రూపాయల చొప్పున పుట్టుకైన వేద పండితులకు నెలకు వంద రూపాయల చొప్పున ఉపకారవేతనం ఇస్తారు.

తిరుమల నుంచి యాత్రికులకు పులిహోర, తాంబూలం అన్నం, పెరుగు అన్నం పొట్లాలు 50 పైసలకు చొప్పున అమ్మడానికి కూడా నిర్ణయాలు చెయ్యడానికి నిర్ణయం చేశారు.

తిరుమలలో దేవుని దర్శనంకోసం క్యూలో నిలబడే యాత్రికులకు మజ్జిగ, పాలు పైదరాబాదులో ఆమ్మే రేట్లకే అమ్మడానికి పాడి అభివృద్ధి సంస్థవారు సిద్ధంగా ఉన్నందుకు వారికి తమ ఆమోదాన్ని తెలియజేసారు.

దేవస్థానం కార్య నిర్వాహక ఉద్యోగి శ్రీ పి. వి. రాజగోపాలరాజు వి 25 నుంచి 45 శాతాలు పెంపుమీద పెడతున్నారు. దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ శ్రీ ఆనంద రావు మొదలయినవారు తమ సూచనలు నిధులకు తోడు శ్రీ రామా పెంపు సర్వాంగాలు తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వాహక ఉద్యోగిగా వ్యవహరిస్తారు. శ్రీ రామచంద్రరావు అధికారం కాలేజీలు పెట్టి, అర్చకుల జరుగుతున్న జీర్ణస్థితిని కార్యక్రమాన్ని పరిశీలించి సిద్ధపడ్డారు. వి. వి. ఐ. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ నిర్ణయాలన్నీ ప్రస్తుతంలో ఉన్న సిబ్బందిలో ప్రస్తుతం కలిగించిన ప్రభావం ఏమిటి అన్నది ఇంకా తెలియవలసి ఉంది. ఇప్పటికే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆలయ సిబ్బందికి ఈ నిర్ణయం ఆర్థికంగా ఎంతవరకు ఉపకరిస్తుందో చూడవలసి ఉంటుంది.

కరీంనగర్ జిల్లాలో ఉత్తమ పంచాయతి - మెట్టుపల్లి

కరీంనగర్‌జిల్లా జీమదేవరపల్లి సమితిలోని మెట్టుపల్లి గ్రామం 1976—77 సంవత్సరానికి జిల్లా మొత్తంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపిక చేయబడి 500 రూ. నగదు బహుమతి పొందింది. రాజకీయ ప్రవేశాలకు సూత్రంగా, సరస్సు సహకారాలతో ప్రజలు సర్దుకొట్టుకు వుండడం వల్ల గ్రామ పురోభివృద్ధి కొట్టొచ్చినట్టు కనబడుతుంది. జాతీయ రహదారి కేంద్రమయిన హుజురాబాదుకు 7 మైళ్ళ దూరంలోనున్న ఈ గ్రామం 1959 లోనే పంచాయితీగా ఏర్పడినప్పటికి గ్రామాభివృద్ధికి బాండీ ప్రస్తావన 1964 నుండియే జర్గిందని చెప్పారి.

గత ఏడు సంవత్సరాలనుండి గ్రామంలో పది నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను 1.41 లక్షల రూపాయలతో చేసిన్నారు. 85 వేల రూపాయలతో సింగాపూర్ నుండి మెట్టుపల్లివరకు రోడ్డు, 18 వేలతో పంచాయితీ కార్యాలయ భవనం, 12 వేలు పాఠశాల ఆదనపు తరగతి గదులకు, 5 వేలు ప్రాథమిక పాఠశాలకు, 5 వేలు దేవాలయానికి, 5 వేలు హరిజనవాడలో దారి నిర్మాణంకు, 3 వేలు పంచాయితీ బావులకు 3 వేలు పూర్లో రోడ్లకు ఒకవేలు రూపాయలు బందోబస్తుగానూ ఖర్చుచేయబడినవి. పై ఖర్చులో సమితి, జిల్లా పరిషత్తు ప్రభుత్వ నిధులేగాక ప్రజా సహకారాల మొత్తాలు ఎక్కువగానున్నాయి.

గ్రామజనాభా 4 వేలు. 748 కుటుంబాలున్నాయి. 506 మంది ఇద్దరు కులాలవారున్నారు. 1954 సంవత్సరంలో కేవలం నాల్గవ తరగతి వరకు బోధించు పాఠశాల ఈరోజు ఆదర్శ పూర్వక పాఠశాలగా రూపొందించింది. విద్యార్థుల సంఖ్య 310. ఇందులో 110 హరిజన బాలబాలికలున్నారు. విద్యార్థినుల సంఖ్య 700. ప్రధాన్య

మెట్టుపల్లి సర్పంచ్
శ్రీ తుమ్మల శ్రీరాంరెడ్డి

తను పెంచు కార్యక్రమంలో భాగంగా 60 మంది వయోజనులకై రాత్రి పాఠశాలను ఏర్పాటు చేశారు.

50 మంది యువకులు కల్చరల్ బహదూర్ యువజన సంఘాన్ని స్థాపించుకున్నారు. వీరు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలేగాక గ్రామీణ, సమితి, తాలూకా, జిల్లాస్థాయి ఆటల పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు గెల్చుకున్నారు. ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

25 మంది సభ్యురాండ్రతో మహిళా మండలి కొత్తగా స్థాపించి ఇందులో గ్రామీణ స్త్రీలకు వారి తీరిక సమయాల్లో కుట్టుపని, అల్లిక, ఎంబ్రాయిడరీ మొదలగు వాట్లో శిక్షణ నిస్తున్నారు.

320 మంది సభ్యులతో 1962 లో ఒక సహకార పరపతి సంఘాన్ని స్థాపించినారు. ఈ సంవత్సరం 8 లక్షల రూపాయల లుకాలు ఇవ్వడం జర్గింది. సభ్యుల కుటుంబాలు సరాలతో చెల్లించుటలో ఈ గ్రామ రైతులు వారికి వారే సాటి.

160 మంది నేత కార్మికులు, 300 మంది స్త్రీలతో ఒక భారీ సంస్థను ఏర్పరచుకొని ముతక బట్టలు, నీరలు, పీటలు, నవారు, జంపఖానాలు ఉత్పత్తి చేస్తున్నారు. ఇప్పటలోపలు 40 శిక్షణ పాలు నిర్వహించబడుతున్నాయి.

భవుతిక శక్తిని ధారవోసుకొనికి, చెమటోడ్చి పనిచేయడానికి సిద్ధాంతపరంగా అంతా అత్యంత పుత్సాహంతో ముందుకు వస్తారనడానికి నిదర్శనం, ఇటీవలే గ్రామంలో శ్రమదానంలో 2 కి. మీల మట్టిరోడ్డు వేశారు. దీన్ని విలువగడితే 35 వేల రూ. అవుతుందని అంచనా.

మెట్టుపల్లి గ్రామంలో విద్యుచ్ఛక్తి, తంతి, తపాల సౌకర్యాలున్నాయి. ఈ మధ్యనే గ్రామస్థుల ప్రయాణావసరాలకు అనుగుణంగా ఆర్. టి. సి. బస్సు సర్వీసును ప్రారంభించింది.

షెడ్యూలు కులాల సంఘం వారి ఎడ్లు, ఎడ్లబండ్ల బరీదుకు, ఒక జనరల్ స్టోరు పెట్టుకొనుటకు 25 వేలు రూ. ఋణ సహాయం అందజేయబడింది.

యువకులైన శ్రీ తుమ్మల శ్రీరాంరెడ్డి గ్రామ సర్పంచు సామాజికార్థిక కార్యంలో మెట్టుపల్లి గత రెండు సంవత్సరాలుగా ఆదర్శ పంచాయితీగా ఎంపిక చేయబడి ప్రశంస అందుకుంటున్నది. సమస్యలు ఈ సంవత్సరము సూటికి సూటిపాళ్ళు సమాలు చేయబడినవి. గత సెప్టెంబరులో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో అర్హులైన దంపతులందరికు ఆపరేషన్ 195 మందికి శస్త్ర చికిత్సలు చేయబడినందున కేంద్ర ప్రభుత్వ బహుమతి కుటుంబ నియంత్రణ జిల్లాలో వారిమండి సగదు బహుమతి 10 వేల రూ. ప్రకటించబడింది. పశువుల ఆస్పత్రి, హరిజన విద్యార్థుల వసతి గృహానికాను అగ్రహారపల్లెకు సి. ముగిలయ్య, రాజమల్లురెడ్డి రెండెకరాల భూమిని దానంగా అప్పగించినారు. 90 మంది బలహీనవర్గాలవారికి ఎక్సాలా పట్టాలు. 80 హరిజనులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు.

గ్రామంలో(1454) ఎకరాల భూమి సాగుచేయబడుతున్నది. (478) మంది రైతులు అధిక దిగుబడి నిచ్చు పరివంగ డాలను, శ్రేష్ఠమైన విత్తనాలనువాడుతు అధికోత్పత్తులను పొందుతున్నారు. ఇప్పుడు (350) పేద్యపు బావులుండగా వాటికి ఆయిల్ ఇంజన్లు, కరెంటు మోటార్లు అమర్చబడియున్నవి. (10) ట్రేయర్లు (5) డస్టర్లు (1) పవర్ ట్రేయర్లు వున్నాయి.

—"సుమనశ్రీ"



సంగ్రహ వార్తలు

పిసిసి అధ్యక్షుని రాజీనామా; సిటీ కాంగ్రెస్ సభ్యులు
శ్రీ కోట శంకరశర్మ ప్రకటన

విజయవాడ, మే 20 : కాంగ్రెసు కార్యకర్తలు, నాయకులు సమైక్యంగా కృషి చేయవలసిన ప్రస్తుత సమయంలో, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ముసలయ్యగారు రాజీనామా చేయాలని కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ సర్వారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పత్రికా ప్రకటన చేయడంతో పుంతలు తొక్కుతోందని, ఈ విషయంపై పి. వి. పి. ప్రధానకార్యదర్శి శ్రీ కొర్లి పాపారావు, సిరిపాటి రావు పత్రికా ముఖంగా వాగ్యుద్ధానికి దిగి, ఈ విషయాన్ని ఒక డిబేట్‌గా మార్చారని విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ కోట శంకరశర్మ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నాయకత్వం మరింత చైతన్యవంతంగా వుండాలనే ఆదుర్దా కాంగ్రెస్ కార్యకర్తలకు వుండడం సహజమే అయినా, కార్యకర్తలు, నాయకులు సమైక్యత, క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఎంతైనా వుందని కూడా శ్రీ శర్మ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ముసలయ్య సమర్థత - దక్షత

పెనుగొండ, మే 20 : రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తాడేపల్లి ముసలయ్య ప్రముఖ దేశభక్తుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర హరిజన బలహీన వర్గాల ఆదర్శ నాయకుడు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెసు సమర్థవంతగా బలపడి, ఉజ్జ్వల భవిష్యత్తును సంతరించుకొన గలదని, రాష్ట్ర హరిజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ జి. కృపలానీ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తాడేపల్లి ముసలయ్య పదవి నుండి బహిష్కరంగా వైదొలగిపోవాలని, నాయకత్వంలో మార్పు రావాలని చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని శ్రీ కృపలానీగారి ప్రకటన చేశారు.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీకి లభించిన అపూర్వ విజయ పరంపరలు, శ్రీ ముసలయ్యగారి కార్యదక్షతకు నాయకత్వము

నరసన్నపేటలో ఎస్.బి.ఐ. టెల్లర్ కౌంటర్

నరసన్నపేట, మే 20 : స్థానిక స్టేట్ బ్యాంకులో ప్రజల సౌకర్యార్థం టెల్లర్ కౌంటర్‌కు శ్రీ వ్యాపార పితం నాయుడు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పొట్నూరు శ్యామసుందర నూతన ఆఫీసు భవనానికి ప్రారంభోత్సవం చేశారు. బ్రాంచి మేనేజరు శ్రీ పుష్పరావు స్వాగతం పలికారు. శ్రీయుతులు పి. హెచ్. సత్యనారాయణ, ఎం. శంకరరావు, ఎ. సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

卐 卐 卐 卐

ఆంధ్రప్రదేశ్ బాంకు ఉద్యోగుల సమ్మెకు 15వ సమావేశం కర్నూలులో 24వ తేదీన జరగనున్నది. మునిసిపల్ హైస్కూలు గ్రౌండులో జరగనున్న ఈ సమావేశాన్ని లక్షిభారత బాంకు ఉద్యోగుల సమ్మెకు సమాధానకార్యదర్శి శ్రీ ప్రభాత్కర్ ప్రారంభిస్తారు. డా. రాజబహదూర్ గౌర్ అధ్యక్షత వహిస్తారు.

卐 卐 卐 卐

నూగూరు తాలూకా ఈదిర గ్రామంలో 15వ తేదీరాత్రి పిడుగుపడి రెండు ఇళ్లు బూడిద అయినాయి. ఇందువల్ల రు. 6000 పైగా నష్టం సంభవించిందని అంచనా వేయబడింది.

卐 卐 卐 卐

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 20వ వర్ధంతి రాజమండ్రిలో శుక్రవారం జరిగింది. మాజీ మంత్రి శ్రీ ఎం. బి. నాగేశ్వరరావు ప్రకాశం విగ్రహాన్ని పూలమాల వేసి అలంకరించారు. అనంతరం జరిగిన బహిరంగసభలో పలువురు శ్రీ ప్రకాశం పంతులు గుణగణాలను, త్యాగాలను ప్రస్తుతించారు.

卐 卐 卐 卐

మధిరలో కొత్త పోస్టాఫీసు భవనానికి గురువారంనాడు ప్రారంభోత్సవం జరిగింది. ఖమ్మం డివిజన్ పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ కృష్ణమూర్తి దీనిని ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి రు. 50 వేలు ఖర్చు అయింది.

卐 卐 卐 卐

కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ఆసుపత్రి నుంచి శుక్రవారంనాడు ఇంటికి తిరిగి వచ్చేశారు. ఆస్రితం రోజున బాగా జ్వరం తగిలిన కారణాన ఆయనను ఆసుపత్రిలో చేర్చారు.

చిత్రవిచిత్రం

"ఖైదీ కాళిదాసు"

వై. యల్. యస్. పిక్చర్స్ బానరుపై నరసింహారెడ్డి నిర్మిస్తున్న వర్ణ చిత్రానికి "ఖైదీ కాళిదాసు అని" పేరు పెట్టినట్లు తెలుస్తూంది.

ఫస్ట్‌టైమ్ శోభన్, దీప

టైటిల్ రోల్‌ను శోభన్‌బాబు నిర్వహిస్తున్న ఈ చిత్రంలో శోభన్ సరసన తొలి

సారిగా దీపనటిస్తూంది. సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, రావికొండలరావు, రోజారమణి, మిక్కిలినేని, హరిబాబు ముఖ్య భూమికలను దరిస్తున్న ఈ చిత్రానికి గొల్లపూడి మారుతీరావు సంభాషణలను, చక్రవర్తి సంగీతాన్ని, బి. యస్. కృష్ణ కళను, బాలు కూర్పును సమకూరుస్తున్నారు. పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రం పూర్తి నిడుదల.

—శ్రీనివాస్

"ఈ సినిమాలో ఒక క్లబ్ డాన్సు ఉంది — చాలా బ్యూటిఫుల్‌గా తీసాడ్రా!"

రేడియో

22-5-77 ఆదివారం మొ॥ 28-5-77 శనివారం వరకు

మేషం:— అశ్వ, భర, కృ 1 పా

ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభించగలదు. ఇరోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— (కృ 2, 3, 4 పా, రోహిణి మృగ 1, 2, పా.)

వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు. మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. మనుష్యుందు జాగ్రత్త కల్గించగల వాగ్దానాలు చేయడం తగదు.

మిథునం:— (మృగ శి, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా.)

కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మీ కార్యక్రమాలు మరుగుగా సాగుతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

కర్కాటకం:— పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వివోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు అందగలదు. మీ శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది.

సింహం:— (మఘ. పుబ్బ, ఉత్తర 1 పా)

ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధికవ్యయం చేస్తారు. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ఋణ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

కన్య:— ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ప్రయోజనంలేని శ్రమకలుగుతుంది.

తులా:— (చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)

ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. బంధువులకు సహాయం చేస్తారు. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం:— (విశాఖ 4పా, అనూ. జ్యే)

సంతోషకరమైన వార్తలు వింటారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయోజనాలోచనలు చేస్తారు.

ధనుస్సు:— (మూల, పూర్వ, ఉత్త 1 పా)

విదాకులు ఏర్పడగలవు. వృత్తిలో ప్రయోజనకరంగా ఉంటాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు అందగలదు.

మకరం:— ఉత్త 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఇరోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు.

కుంభం:— (ధని 3, 4 పా. శత, పూ, భా 1, 2, 3 పా)

జీవనవనరులైన సందేహాలు కలుగుతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

మీనం:— (పూభా 4 పా, ఉత్త, రేవ)

సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పాటివారితో వాద ప్రతివాదాలు తగవు. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. ఇతరుల నిమిత్తం శ్రమపొందవలసివస్తుంది.

దినఫలం

22-5-77 ఆదివారం
జ శం 1899 క్రోధి సౌరం 1

మేషం : మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. వివోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : రావలసిన డబ్బు అందగలదు. ఋణకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మిథునం : మీ ప్రయత్నాలు ప్రయోజనకరంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కర్కాటకం : చేతిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ఆరోగ్యం బాగుండదు. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం : మొన్నుందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. మిత్రుల సహాయం లభిస్తుంది.

కన్య : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయోజనాలోచనలు చేస్తారు.

తుల : రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వివోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం : మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

ధనుస్సు : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

మకరం : మీ ఆలోచనలు ఇతరులకు ఫలిస్తాయి. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

కుంభం : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం : మీమంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

—మహేష్



మాడూరి సమస్య

(ఈక్రింది 'మా వూరి సమస్యలు' పంపిన వారందరికీ ఒక నెల రోజులపాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్యలను పోస్టుకార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను. ఇతరత్రా రాసినవి పరిశీలింపబడవు.

తూమాయ సమస్య

మావూర్లో బావులకి కరెంటు ఉంది కాని పీపుంకి డీపాలు లేవు.

తోట వెంకటేశ్వరరావు, తూమాయ, పయూ గుండవోలు (నెల్లూరు)

నెమలికొండలో....

మా వూరిలో ఒక చేతిపంపు ఉంది. అది సరిగా పని చెయ్యటం లేదు.

యం నిశాకర్‌రెడ్డి, నెమలికొండ, పయూ లోతేపల్లి (కరీంనగర్) 505501

రాచేపల్లి....

జనాభా3000. గ్రంథాలయం లేదు.

టి కృష్ణారెడ్డి, రాచేపల్లి, తిరుమలగిరి (అనంతపురం)

వనిత - మకుత

(నవల) రచన : టి. సుబ్రహ్మణ్యం. పుటలు: 60. వెల: రు.2.00. ప్రచురణ: పాతుకూచి విజన్సిస్, 208, మ్యాబోలుబజార్, సికింద్రాబాదు.

ఈ లోజల్లో నవలా రచన ఒక పాలిగా మారిపోయింది. పదేపదే వది నవలలు చదివిన ప్రతివారూ యేదో ఒక నవల రాయాలనే ఆలోచనా, ఆలోచనలా గల్గిస్తున్నవు. నేటి తెలుగు నవల సంఖ్యా బాహుళ్యం. రాయాలనే తపన విరా మరేవిదమైన కథన కౌశలము, భాషాపాటవము, భాష ప్రాణ్యం అవుత్పాదిక రచయితలో తక్కువగా ఉంటున్నది. ఈ నవలలో రచయిత తీసుకున్న యువత్తుల బాలబాలికల ప్రేమాయణగాథ. వాస్తవికత యెక్కడా గోచరించని మన్నివేశాలు, సంభాషణలు చిత్రంగా యిందులో కనబడతాయి. ఇంటినుండి పారిపోయి, భగ్న ప్రేమికురాలుగా మారిపోయిన సీత యోగినికావడం, ఆమె ప్రియుని కలుసుకోవటం, ఆమె కోర్కె కీడ్చబడటం, కథనాయిక గమక కోర్కెవారు క్షమించటం యివన్నీ 'సినిమాటిక్'గా కూర్చబడ్డాయి. భగ్నప్రేమికుడైన మరో మజ్నా పాత్రము రచలో చూస్తాం. విస్తారమైన లక్ష్యంతో, మెదడుకు మేతనివ్వని యీ నవలలో వస్తువుతేలు పరికర ఎందరు నాట్యం చేసినా ప్రకృతి మారదు, ధ్వని చేస్తున్న జీవరాసుల పిలుపు, పక్షిగా పత్యం చేయటంతో, మనుతల జీవకణాలు— వంటి విచిత్రమైన పలుకుబళ్ళు పుష్కలంగా గోచరిస్తాయి. అభిరుచి, ఆసక్తిగల యీ రచయిత నుండి మంచి రచనలు రావాలని ఆశించాలి.

సత్తగుల్లలు

(నవల) రచన: తులసీ కృష్ణ. పుటలు: 216. వెల: రు. 7.50. ప్రచురణ: నవయుగ బుక్ సెంటరు, విజయవాడ.

ఈనాటి తెలుగు నవలలన్నీ మధ్య తరగతి కుటుంబాల మమతల, కలతల కడలిలోంచే పుడుతున్నాయనటం అతిశయోక్తి కాదు. పూపిరి పీల్చింది మొదలు పూపిరాడేదాకా ఒకటే యాతనపడుతూ నేను నావకపోతే నువ్వు చచ్చావనుకుంటాను అని గతిలేక దేముణ్ణి నిందించే ఆదిశేషయ్య గొణుగుడుతో, కన్నీళ్ళకు అంకితమైన బడుగు జీవుల బాధలను గుండెలు సిండేరీతిగ వాస్తవికతకు పట్టంకట్టిన బట్టీ నవల. ఎదిగీ అడపిల్లలు గుండెలమీద కుంపట్లుకాగా, ఎదిగివచ్చిన కొడుకులు పక్కలో బల్లెంలాగ ఒకడూ, వనికి మాలినవాడుగా వేరొ

హుజూర్ నగర్ సమితిలో బోదవ్యాధి నివారణ ఆవశ్యకత

హుజూరునగరు, మే 20: సమితి మున్సిపాలిటీలు, వెలిదండ పరిసర గ్రామాలలో బోదకాళ్ళ వ్యాధి విస్తృతంగావున్నది. మునగాల 5వేల జనాభావుంది. 400 మందిని పరీక్షించిలే 43 మందికి ఈ వ్యాధి వున్నట్టు తేలింది. కనుక అధికారులు తక్షణమే గ్రామాలలో సర్వే జరిపి ఈ వ్యాధి నివారణకు పూనుకోవాలని 18న స్థానిక టి. డి. ఒ. (కే) మొహమ్మద్ ఇబ్రాహింఅధ్యక్షతన సమావేశమైన సర్పంచులు సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

హరిజన నివేశ స్థలాలు కేటాయించిన గ్రామాలలో తక్షణమే మంచినీటి బావుల త్రవ్వకం చేపట్టాలని, కరెంటు లాంతరు క్లాస్ మూలంగా పంచాయతీలకు కలిగేనష్టాన్ని నివారించాలని కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రు. 20,000 లతో లోడ్ల మరమ్మతుచేపట్ల జరినదని కూలీలకు ప్రస్తుత పరిస్థితులలో పనులు కల్పించుటకు గాను పెద్ద ఎత్తున లోడ్ల కార్యక్రమం చేపట్టాలని, ప్రతిపాదించిన 12 కుంటలలో నిడుదల నేదుపడిన రు. 41000 లతో అయిదు కుంటల మరమ్మతులకై రు. 22,892 లు ఖర్చుచేయబడగా మిగిలిన పనులకు పెండమోడు కుంటల మరమ్మతులు పరిపాలనా పని, కాగా మిగిలిన 4 కుంటల మరమ్మతులకై లక్ష్యగానే పనులు మంజూరు చేసి రైతులందాన్ని ఆదుకోవాలని సమావేశం లభిప్రాయ పడినది.

నేరేడ్చర్ల లభివృద్ధి కార్యక్రమాలను పారిజన వాడలలో ప్రారంభించాలని, కార్యక్రమాలను చేపట్టుట పనులుగా పనులను నత్తనడకన నడుపుతున్నారని, కాలనీలను సమాలు చేయాలని జిల్లా పంచాయతి లధికారి శ్రీ డి. యస్. చారి సర్పంచులకు విజ్ఞప్తి చేశారు. వి. డి. ఒ. వివిధ కార్యక్రమాల లభివృద్ధిని వివరించారు. (ఒ.వి.)

6 విద్యుదీకరణ పథకాలకు 2 కోట్లు

హైదరాబాద్, మే 21: రాష్ట్రంలో 6 విద్యుదీకరణ పథకాలకు రు. 1.92 కోట్ల ఖర్చుతో సనోయాస్ గ్రామీణ విద్యుదీకరణ సంస్థ నుంచారు పడింది.

శనివారం యిక్కడ విడుదలైన కేంద్ర ప్రభుత్వ పత్రికా ప్రకటనలో ఈ విషయం పేర్కొనబడింది.

ఈ పథకాలలో మూడు విశాఖపట్నం జిల్లా, నెల్లూరు, హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి, వరంగల్ జిల్లా మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన గ్రామాల లభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించబడుతున్నది.

చదేండ్లలో ఆరు పథకాల అమలు పూర్తవుతుంది. అప్పుడు 258 గ్రామాలకు ప్రయోజనం పుంటుంది.

వచ్చేనెల 3 నుండి పోచంపాడు దక్షిణ కాల్వపనివారి సమ్మె

హైదరాబాద్, మే 21: పోచంపాడు దక్షిణ కాల్వ పనిచేస్తున్న 4 వేల మంది కార్మికులు జూలై 3వ తేదీ నుండి సమ్మె చేయదలచినట్లు నోటీసు యిచ్చారని వారి యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ శనివారం యిక్కడ ప్రకటించారు.

వర్క్ చార్జ్డు ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగాను, పించను వచ్చే ఉద్యోగాలుగాను చేయాలన్నది కార్మికుల కోర్కెలలో ఒకటి.

ఆరోగ్యంగా జె. పి. బొంబాయి రాక: జస్లోక్ ఆస్పత్రిలో రక్తశుద్ధి

బొంబాయి, మే 21 : శ్రీ జయప్రకాశ నారాయణ ఏర్ఇండియా వారి బోయింగ్ విమానంలో లండన్ నుండి శనివారం తెల్లవారు జామున యిక్కడకు వచ్చారు. వెంటనే ఆయన్ను జస్లోక్ ఆస్పత్రిలో చేర్చారు అక్కడ ఆయన చికుతిండి పుచ్చుకున్నాఢి.

శ్రీ నారాయణ చల్లగా ఆరోగ్యంగానే వున్నారని జస్లోక్ ఆస్పత్రి వర్గాల వారు చెప్పారు. ఆయనకు రక్త శుద్ధి జరిపినట్లు ఆయన పైద్యుడు డా. ఎం. కె. మణి చెప్పారు.

రాత్రి 24 గంటలు విమాన ప్రయాణానికి శ్రీ జయప్రకాశనారాయణ తట్టుకోగలిగారు. శాంతాక్రుజ విమానాశ్రయంలో ఆయనకు మహారాష్ట్ర గవర్నరు శ్రీ సాదిక్ అలీ, ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్, బొంబాయి మేయరు శ్రీ మురళిదేవర, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతం పలికారు.

అత్యాధిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జెత్తి మహారాష్ట్ర గవర్నరు ద్వారా శ్రీ జె. పి. కి క్రింది సందేశాన్ని పంపారు: "అమెరికాలో విజయవంతంగా వైద్య చికిత్సానంతరం మీరు స్వదేశానికి తిరిగి వచ్చినందుకు సంతోషంగా వుంది. ఉన్నత స్థాయి నైతిక సంతాలో దేశాన్ని నడిపించేందుకు దేవుడు మీకు యింకా ఎన్నో ఏండ్లు ఆయురారోగ్యముల నిచ్చు గాక.

శ్రీ నారాయణ సుఖంగాను, ధృఢంగాను వున్నట్టు కనిపించారు. ఆయన్ను ఒక చక్రాల కుర్చీలో కూర్చోబెట్టి విమానం నుండి క్రిందకు దించారు. విమానాశ్రయం నుండి ఒక కారులో జస్లోక్ ఆస్పత్రికి తీసుకెళ్ళారు. కారులో ఆయన వెంట డా. మణి వున్నారు. ఆస్పత్రిలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు.

లండన్ నుండి శ్రీ నారాయణ వెంట డా. జోగిందర్ పాల్ భల్లా వచ్చారు. ఆడాక్టరును లండన్‌లోని భారత హైకమీషన్ వారు పంపారు.

శ్రీ జయప్రకాశనారాయణకు సులువుగా రక్తశుద్ధి జరిపేందుకు వీలుగా సియాటిల్ (అమెరికా) లో ఆయన కుడిచేతికి గ్రాఫ్ట్ ఆపరేషన్ జరిగిన సంగతి పాటకులకు నివేదించేనే.

బోయింగ్ విమానము బొంబాయి వస్తూ ఢిల్లీ విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగినప్పుడు ఒక డాక్టరు, సౌర విమాన యాన శాఖ మంత్రి శ్రీ పి. ఎల్. టాండన్ విమానంలోకి వెళ్లి శ్రీ జె. పి.ని చూచారు. డాక్టరు ఆయన్ను పరీక్షించారు. శ్రీ జె. పి. ఉల్లాసంగానే ఉన్నారని, కొంచెం నిద్ర ముఖంతో వున్నా ఆయన బాగానే వున్నారని వా రిరువురు చెప్పారు. పత్రికా విలేకరులను గాని, ఫొటోగ్రాఫర్లను గాని విమానంలోకి వెళ్లనివ్వలేదు.

నిర్బంధ విరమణ ఉద్యోగివర్గం రిలే నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 : రాష్ట్రంలో నిర్బంధ పదవీవిరమణ చేయించబడిన ఉద్యోగుల సంఘం సభ్యులు అయిదుగురు శనివారం సచివాలయం సమీపంలో రిలే నిరాహారదీక్ష జరిపారు. శుక్రవారం ఈ సంఘం ఆధ్వర్యాన రిలే నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి. ఎట్టి ఆరోపణలు లేకుండా, విచారణ లేకుండా తమను ఉద్యోగాల నుండి నిర్బంధంగా పదవీ విరమణ చేయించారని, కావున తమను వెంటనే ఉద్యోగాలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.

జనతాపార్టీ శాసనసభ్యుడు శ్రీ సయ్యద్ హసన్, కాంగ్రెస్ ఎం. పి. శ్రీ ఎం. ఎం. హషీమ్ దీక్ష చేస్తున్న మాజీ ఉద్యోగులను పరామర్శించారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్‌లో నూనెగింజల ధరలు

హైదరాబాద్, మే 21

నూనె గింజల మార్కెట్లలో ఈరోజు క్లోజింగ్ ధరలు ఇట్లా వున్నాయి.

శనగపప్పు గింజలు	100 కి. గ్రా.	రు.	284 00
,, నూనె	10 కి. గ్రా.	రు.	64 50
,, పిట్టు	70 కి. గ్రా.	రు.	47 00
వేరుశనగగింజలు	80 కి. గ్రా.	రు.	360-00
,, నూనె	10 కి. గ్రా.	రు.	88-00
,, పిట్టు	70 కి. గ్రా.	రు.	125-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 20

వెండి రేటు		.996
వండి (స్పాట్	క్లోసింగ్	ధర)
ఫైన్‌నెస్ .916	రు. 1225	రు. 1225
,, (.916	రు. 1225	రు. 1225
సాండర్స్ బంగారు	రు. 589	రు. 588

నూనెలు	నూనె	పిత్తు	ధరలు
వేరుశనగ	బోల్డు	రు.	224-00
	క్వాలిటీ	రు.	228-00
	నూనె	రు.	94-50
అవిసెలు	చిన్నవి	రు.	185-00
	బోల్డు	రు.	190-00
	నూనె	రు.	80-00
ఆముదాలు	దక్షిణపు	రు.	141-00
	బోల్డు	రు.	138-00
నూనె	పొట్టలో నిల్వ	రు.	70-00
కమర్షియల్		రు.	65-00

కలకత్తా క్లోజింగ్ వెండి రేటు రూ. 1215 00

సాంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, మే 21 : అక్కడ పసుపు మార్కెట్‌లో నేటి 100 కి. గ్రా. ధరలు వున్నాయి :

ఫ్రీస్	రు.	570-00
1977 అక్టో. హోమిలిగ		522-00
ఉత్పత్తికర	రు.	522-00
అతిశక్కగా	రు.	518-50
క్లోజింగ్	రు.	518-75

హైదరాబాద్‌లో గుడ్డి ధర

హైదరాబాద్, మే 21: హైదరాబాద్ మార్కెట్‌లో నేడు కోడిగుడ్డు ధర డజన్ 18 రు. 4-20.

అదోని మార్కెట్

అదోని, మే 20 :-

నేటి క్లోజింగ్ ధరలు బాగా వున్నాయి.		
వేరుశనగ నూనె	రు.	85-50
వేరుశనగ కాయలు	రు.	3[illegible]5-00
నువ్వులు	రు.	1760-00
పత్తి విత్తులు	లక్ష్మి	165-00
,,	సిరి	175-00

న్యూయార్క్ కాటన్ మార్కెట్

న్యూయార్క్, మే 20 :

కాటన్	క్లోసింగ్ జులై	73-10
,,	క్లోజింగ్ జులై	71-49

పొన్నానిలో పోలీసు కాల్పులు : ఇద్దరి మృతి

నూరాపురం, మే 21 : ఇక్కడకు 50 కి.మీ. దూరంలో పున్న కోస్తా పట్టణం పన్నానిలో ఒక గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి పోలీసు వాన్‌లో తీసుకుపోతుండగా దుర్జనులనికి దిగిన గుంపుపై పోలీసులు కాల్పులు చేశారు. ఒకరు అక్కడే మరణించగా ఇంకొకరు కోళికోడ్ వైద్యకళాశాల ఆసుపత్రిలో మరణించారు.

అంతకుముందు అక్కడ కమ్యూనిస్టు (మా) సభ్యులకు, కాంగ్రెసు వారికి మధ్య ఘర్షణ జరిగింది. ఒకరు గాయపడ్డారు. పోలీసులు వచ్చి గాయపడిన వ్యక్తిని వ్యాన్‌లో తీసుకువెళ్లే ప్రయత్నంలో వుండగా గుంపు వాన్‌ను చుట్టుముట్టి దాడి జరిపింది. పోలీసులు కాల్పులు చేశారు. ఒకరు అక్కడే మరణించారు.

అదవాని, కేరాఫ్ ఇందిరాగాంధి

న్యూఢిల్లీ, మే 21 : ఎమర్జెన్సీ రోజులలో తమ చిరునామా కేరాఫ్ ఇందిరాగాంధి అని సమాచారమంత్రి శ్రీ ఎల్. కె. అదవాని నవ్వుల మధ్య వెల్లడించారు.

సెన్సర్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టుల సభలో మాట్లాడుతూ శ్రీ అదవాని రాష్ట్రపతి భవనంలో వున్నపుడు తెలియక పొరపాటున పల్లె కొందరు పిత్రులు రసుకు వ్రాసిన జాబులపై కేరాఫ్ ఇందిరాగాంధి అని వ్రాస్తూ వుండేవారని చెప్పారు.

నగర వార్తలు

కళాసాగరం ఆధ్వర్యాన ఈ రోజు సాయంత్రం 6-30 కు కేస్ హైస్కూలు ఆవరణలో సుప్రసిద్ధ ఎల్. వి. కుమార్ లలిత సంగీత కచేరీ జరుగుతుంది.

న్యూబోయగూడలో ఆదివారం సాయంత్రం 6గం. కు సికింద్రాబాద్ గుడిసె నివాసుల మహాసభ జరుగుతుంది. జనతాపార్టీ నాయకురాలు శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి మహాసభను ప్రారంభిస్తారు. శ్రీ జి. ఎం. లింగయ్య అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి, శ్రీ వి. రామారావు (ఎం. ఎల్. సి.) కొండాలక్ష్మణ్ బాపూజి (ఎం. ఎల్. ఎ.) శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎం. ఎల్. ఎ.) శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగిస్తారు.

సాహిత్య దీపిక అధ్యర్యాన సాయంత్రం 7 గం. కు హిందీ మహావిద్యాలయం (విద్యానగర్)లో 'హాస్యామృతం' కార్యక్రమం జరుగుతుంది. శ్రీ విశ్వేశ్వరా అధ్యక్షత వహిస్తారు. సినీనటుడు శ్రీ రాజబాబు ముఖ్య అతిథిగా సభకు విచ్చేస్తారు. శ్రీమతి వి. రతన్ ప్రసాద్ చిన్నక్క), శ్రీ వి. సత్యనారాయణ (ఏకాంబరం), శ్రీ పేడిగుంట రామచంద్రమూర్తి (బాలయ్య) కార్యక్రమంలో పాల్గొంటారు.

గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీ కుషాయిగూడా పారిశ్రామిక ప్రాంతంలోని తార్నాక మహిళాసమాజం వారి మహిళల హాస్టల్‌కు మే 23న ఉదయం గం. 4 కు శంకుస్థాపన చేస్తారు.

శ్రీ బషీర్‌బాబా మే 19న నగరానికి వచ్చారు. 23 వరకు ఇక్కడ వుంటారు. కైరతాబాద్‌లోని 6—2—941 గృహంలో భక్తులు ఆయనను కలుసుకోవచ్చు.

సింగపూర్‌పై భారత్ గెలుపు

కౌలాలంపూర్, మే 22: ఆసియా—బసానియాజాన్ ప్రపంచజూనియర్ హాకీపోటీలో శనివారం నాడు భారతజట్టు సింగపూర్ జట్టుపై 2—0 గోలుతో పోరించి మూడవ స్థానం సాధించింది.

శ్రీనగర్ మున్సిపాలిటి పాలనాధికారి శ్రీ బవాన్ జనతాలో చేరిక

శ్రీనగర్, మే 22: శ్రీనగర్ పురపాలక సంఘం పరిపాలనాధికారి శ్రీ జి. ఎం. బవాన్ జనతాపార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు.

శ్రీ బవాన్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఇటీవల రాజీనామా చేశారు.

78 మంది అభ్యర్థుల ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 21: పదిరాష్ట్రాలలోని రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోని జరుగబోయే శాసన సభ ఎన్నికలకు నేడు నామినేషన్లను 78 మంది ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు శనివారంతో ముగుసింది.

అమెరికా కొత్త రాయబారి

న్యూఢిల్లీ, మే 21 : జార్జ్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ రాబర్ట్ ఎస్. గోవెన్ శనివారం ఉదయం యిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు డిప్యూటి చీఫ్ ప్రోటోకాల్ శ్రీ సుధాకరన్ స్వాగతం చెప్పారు.

మా కాముధేను గ్రూప్‌లో సత్యం
20 నెలలు మాత్రము సొమ్ము చెల్లించండి
50 నెలలు బహుమతులు పొందండి!
మా సొమ్ములు ఆంధ్రాజ్యాంకు వారి గ్యారంటీతో
సత్యం పేరుని ఇచ్చు ఏర్పాటుగల ఏకైక సంస్థ
ఆలోచించండి ? వెంటనే సత్యంలో చేరండి
రు 10-00లు నుండి అక్షరాలా పాయలు వరకు నెలసరులు
బహుమతులు పొందండి, మరల మీ సొమ్ము తిరిగి పొందండి
ఆంధ్రప్రదేశ్‌లో అన్ని చోట్లు మా ఏజంట్లు కలరు. సంప్రదించండి
మొదటి డ్రా 29-5-77 న జరుగును.
స్థాపితం : 1972. ఫోన్‌లు: 62065, 72116
మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్
(రిజిస్టర్డు నెం. 3627)
విజయవాడ - 520001
- Suvarna

కొడుకుతో పాటు పరీక్షకు వెళ్లే తండ్రి

జోగిపేట, మే 21: విద్యాభ్యాసానికి వయస్సుతో నిమిత్తమేమిటి? ఒక్కొక్కప్పుడు తండ్రి కొడుకు ఒకే పరీక్షకు కూర్చోవటం సంభవిస్తుంది. జోగిపేటలో ఒక వ్యక్తి చిన్నతనంలో విద్యాభ్యాసానికి సరియైన అవకాశాలు లేక చదువలేకపోయాడు. కాని అతనిలో చదువుకోవాలన్న కోరిక బలంగా వుంది. మాతృభాష తెలుగును అభివృద్ధి చేసుకోవాలని అతని కాంక్ష. వచ్చే నెలలో జరుగనున్న తెలుగు సారస్వత్ వారి ప్రథమ పరీక్షకు కూర్చోబోతున్నాడు. అతని కొడుకు కూడా అదే పరీక్షకు కూర్చుంటున్నాడు. తండ్రి వయస్సు 40, కొడుకు వయస్సు 14. (సం. వి.)

కె. కె. రెడ్డి ప్రభృతులు జనతాలో చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: మహబూబ్ నగర్ జిల్లాలో ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కె. రెడ్డి, 10 మంది మాజీ సమితి అధ్యక్షులు, 450 మంది సర్పంచులు, పలువురు కాంగ్రెసు సభ్యులు శనివారం కాంగ్రెసుకు రాజీనామా యిచ్చి జనతా పార్టీలో చేరారు.

అఖిల భారత జనతాపార్టీ కార్యవర్గం సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ఈ విషయాన్ని ప్రకటించారు.

శ్రీ కె. కె. రెడ్డి యిదివరలో 11 ఏండ్లు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉన్నారు. రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి మాజీ అధ్యక్షులు.

జిల్లాలోని పలువురు కాంగ్రెసు కార్యకర్తలు కూడా కాంగ్రెసుకు రాజీనామా యిచ్చి జనతాపార్టీలో చేరవచ్చునంటూ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ యిలా తెలియజేశారు: మాజీ సమితి అధ్యక్షులు శ్రీయుతులు రామచంద్రరావు (మక్తాల్), పాండు రంగారెడ్డి (కల్వకుర్తి), ముకుందరెడ్డి (ఆలంపూర్), లమదనాథరెడ్డి (షాద్‌నగర్), జంగిరెడ్డి (నాగర్ కర్నూలు), నరసింహారెడ్డి (ఆత్మకూరు), నరహరిరెడ్డి (అమంగల్), కె. రామకృష్ణారెడ్డి (మహబూబ్‌నగర్), మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ డి. గోపాల్ రెడ్డి, ఆత్మకూరు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎం. ఎల్. సి. శ్రీ కె. వి. ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ కాంగ్రెసుకు రాజీనామా యిచ్చిన వారిలో వున్నారు. శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ ప్రముఖ సంఘ సేవకురాలు. పలువురు యువజన నాయకులు, కార్యకర్తలు కూడా రాజీనామా యిచ్చారు.

కాంగ్రెసు పార్టీలో తగాదాలు ఉన్నందున, నాయకత్వం స్వార్థ పైరులు కారణంగాను ఈ పార్టీ ప్రజలకు యిందేమాత్రం మేలు చేయలేదని వారు భావించారు. శ్రీ నూరాల్లి రెడ్డి, శ్రీ చంద్రశేఖర్ నాయకత్వంపట్ల వారు తమ విశ్వాసాన్ని వెల్లడించారు. ఈ క్లిష్ట సమయంలో జనతాపార్టీలో చేరితే తాము ప్రజలకు బాగా సేవ చేయగలమని శ్రీ కె. కె. రెడ్డి ప్రభృతులు భావించారు.

జనతా అభ్యర్థుల ఎంపికతీరు: కర్పూరీ ఠాకూర్ విమర్శ

న్యూఢిల్లీ, మే 21: శాసనసభ ఎన్నికలకు వివిధ రాష్ట్రాలలో ముఖ్యంగా బీహార్‌లో జనతాపార్టీ అభ్యర్థుల ఎంపిక జరిగిన తీరుపై పార్టీ బిహార్ కార్యవర్గ సభ్యుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ (ఎం. పి.) తమ విచారం వెల్లడించారు.

అభ్యర్థులను ఎంచుకున్న రీతు సిద్ధాంతాన్ని కలిగిస్తోంది. చాలా సందర్భాలలో ఈ నియమాన్ని కార్యవర్గం నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇంతకుముందు అభ్యర్థుల పరిస్థితులలోను, అంతకుముందు ఎన్నికలలోను, అనుభవించిన బాధలు ప్రతి పదినాళ్ళ ఇతర పనియాలకు అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యం ఇవ్వబడిందని ఆయన సమాచారాన్ని తెలియజేశారు.

బాంగ్లాదేశ్‌లో తుఫాను: 20 మంది మరణం

ఢాకా, మే 21 : గత వారంలో బాంగ్లాదేశ్‌లో వీచిన తుఫాను గాలులకు 20 మంది మరణించారు. 10వ మంది గాయపడ్డారు. ఇండ్లకు, పంటలకు గణనీయమైన నష్టం వాటిల్లింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
"50"
FORM — STU — Scheme No. 326/77
(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల యందలి 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదువుగాను, క్రమపద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము/మార్గములకు సంబంధించి షెడ్యూలు—I లో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతోంది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు—II లో గల నక్షత్రకమును రాష్ట్ర రవాణాసంస్థ రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించుచున్నది.

షెడ్యూలు —

1.	ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గములు—	కనిగిరి — పాకాల.

షెడ్యూలు — II

1.	మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు, మార్గం దూరం .	కనిగిరి — పాకాల. కందుకూరు, సింగరాయ కొండ మీదుగా. (70 కి. మీ.లు)
2.	ప్రాంతము (మార్గముల పేర్లు బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు మరియు మార్గ మధ్యనున్న స్టేషనులు, మరియు మార్గం దూరం	—
3.	టవునుసర్వీసా, లేక మఫిసిల్ సర్వీసా, లేదా రెండూ చేరా.	మఫిసిల్ సర్వీసు— స్టేజి క్యారేజి.
4.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి మార్గం నందు గరిష్ట లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య.	ప్రతిపాదింపబడిన మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులను అందరిని పూర్తిగా మినహాయించియూ, ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదింపబడిన ఇతర మార్గములమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ ఇతర క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడి యున్నది.
	(ఎ) గరిష్ఠ సంఖ్య	2
	(బి) కనిష్ఠ సంఖ్య	1
	(సి) స్థానము	సెలూన్.
	(డి) కెపాసిటీ	39 నుండి 60 సీటింగ్ కెపాసిటీ.
5.	ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరవిధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పులసంఖ్య.	ప్రతిపాదింపబడిన మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఇతర క్రింద వివరించినగమనికయందు తెలుపబడిన మేరకు తప్ప, ప్రతిపాదింపబడిన మార్గములమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి ఇతర క్రింద తెలుపబడిన సంఖ్యలో రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ప్రతిపాదింపబడినది.
	గరిష్ఠ సంఖ్య—	4
	కనిష్ఠ సంఖ్య—	2

ఈ ప్రాంతములో షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తంబస్సుల సంఖ్యలో 12 స్పర శాతం రిజర్వులో ఉంచబడును.

ప్రస్తుతం ఉన్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. కొత్తగా నిర్మించే పథకాలయందు బస్సుల నిలుపుటకు, నిర్వహణకు, మరామత్తులకు వసతులు ఉండగలవు.

కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఆదరణగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాటు చేయబడును.

బస్సుస్టేషనులు నిర్మింపబడే ముఖ్య కూడలి ప్రాంతములలో బస్‌రాకపోకలు తెలిపే బోర్డులు ఉంచబడును.

(ప్రయాణికులు వారి స్వంతలగేజికాకుండ వార్తాపత్రికల పార్శెళ్ళు, సమస్యలు వెంట రానటువంటి పార్శెళ్ళు, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును.

6. సర్వీసుల క్రమనిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సులసంఖ్య.
7. బండ్లు నిలుపుటకు, నిర్వహించుటకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.
8. ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు.
9. మార్గంలోగల స్టాండులు, హాల్టులందు బస్సుల రాకపోకలతెలియపరచు టైమ్ టేబుల్ ప్రదర్శింపబడు ఏర్పాట్లు.
10. ప్రయాణికులతోపాటు సరకులను కూడా లీకేజ్ నివారుటకు అనుమతించెదరా?
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము.

(సం) ఆర్. ప్రభాకరరావు,
హోదా: జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్,
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య రవాణాసంస్థ)

స్టేషన్: ముషీరాబాద్,
హైదరాబాదు.
తేదీ: 7.5.1977.

గమనిక:— ఈ నక్షత్రకమునకు సంబంధించిన:
1. ఉద్దేశింపబడిన మార్గములపై 8 కి. మీ. కు మించక దాటిపోవునట్టి మార్గం లేదా మార్గాలలో ప్రస్తుతం స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్నవారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
"50"
FORM — STU — Scheme No. 324/77
(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల యందలి 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదువుగాను, క్రమపద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము/మార్గములకు సంబంధించి షెడ్యూలు— I లో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతోంది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు—II లో గల నక్షత్రకమును రాష్ట్ర రవాణాసంస్థ రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించుచున్నది.

షెడ్యూలు — I

1.	ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గములు—	కావలి — డి. జి. పేట.

షెడ్యూలు — II

1.	మార్గం (బయలుదేరు స్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్య స్టేషనులు మార్గం దూరం).	కావలి — డి. జి. పేట. సింగరాయకొండ, కందుకూరు, వీరరాఘవుని కోట, మరియు పామూరు మీదుగా (147 కి. మీ. లు.)
2.	ప్రాంతము (మార్గముల పేర్లు, బయలుదేరు స్థలములు, గమ్యస్థానము మరియు మార్గ మధ్యనున్న స్టేషనులు మరియు మార్గం దూరం .	—
3.	టవునుసర్వీసా లేక మఫిసిల్ సర్వీసా, లేదా రెండూ చేరా.	మఫిసిల్ సర్వీసు— స్టేజి క్యారేజి.
4.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ప్రతిమార్గం నందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య.	ప్రతిపాదింపబడిన మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులను అందరిని పూర్తిగా మినహాయించియూ, ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపా

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"50"

FORM — STU — Scheme No. 333/77

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల యందలి 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చాలినంతగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలోనూ రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము/మార్గములకు సంబంధించి షెడ్యూలు— I లో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడినది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు—II లో గల పథకమును రాష్ట్ర రవాణాసంస్థ రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టంలోని 68— సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించుచున్నది.

షెడ్యూలు — I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము:— వినుకొండ — అంబవరం.

షెడ్యూలు — II

1. మార్గం (బయలుదేరుస్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్యస్థేషనులు, మార్గం దూరం) వినుకొండ — అంబవరం. మురివేడు, కనిగిరి, పి. ఎస్. పురం మరియు డి. జి. పేట మీదుగా (146 కి. మీ. లు)
2. ప్రాంతము (మార్గముల పేర్లు, బయలుదేరుస్థలములు, గమ్యస్థానము మరియు మార్గమధ్యనున్న స్టేషనులు మరియు మార్గం దూరం) —
3. టవునుసర్వీసా లేక మఫిసిల్ సర్వీసా, లేదా రెండూ చేరా. మఫిసిల్ సర్వీసు — స్టేజి క్యారేజి
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరవిధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ప్రతిమార్గం నందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య. ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి కారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులను అందరిని పూర్తిగా మినహాయించియూ ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజికారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుప ప్రతిపాదింపబడి యున్నది.

(ఎ) గరిష్ఠ సంఖ్య — 2
(బి) కనిష్ఠ సంఖ్య — 1
(సి) షెడ్యూలు
(డి) కెపాసిటీ

షెడ్యూలు — I: 2, 1
షెడ్యూలు — II: 39 నుండి 60 సీటింగ్ కెపాసిటీ

5. ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరవిధములుగా తొలగించి రాష్ట్ర రవాణాసంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పులసంఖ్య.

(ఎ) గరిష్ఠ సంఖ్య
(బి) కనిష్ఠ సంఖ్య
(సి) షెడ్యూలు
(డి) కెపాసిటీ

షెడ్యూలు — I: 2, 1
షెడ్యూలు — II: 39 నుండి 60 సీటింగ్ కెపాసిటీ

ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి కారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప, ప్రతిపాదించిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజికారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ, ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదించబడిన మార్గముమీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజికారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియూ ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపుటకు ప్రతిపాదింపబడి యున్నది.

షెడ్యూలు — I: 2, 1
షెడ్యూలు — II: 39 నుండి 60 సీటింగ్ కెపాసిటీ

ప్రతిపాదింపబడిన మార్గముమీద స్టేజి కారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప, ప్రతిపాదించ

రాష్ట్ర మంత్రివర్గం మనుగడపై రాజకీయవర్గాల అనుమానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 :

కేంద్రప్రభుత్వం ముఖ్యమంత్రి, ఆయన కేబినెట్ సహచరులు కొందరుస్తున్న న్యాయమూర్తి వివరణ సం ం నేయడం పట్ల ముఖ్యమంత్రి అది మంచిదని బహిరంగంగా అభిప్రాయాన్ని వెల్లడించడం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానంద రెడ్డికి రుచించలేదని అక్కడ అందిన సమాచారం వల్ల తెలుస్తోంది. కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సుతమ్మన్న ఆలోచనల వివరణ సందర్భంలో కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు తలపడ్డాయి. తనే ఒక వివరణ సంస్థాన్ని వేసి, కేంద్ర ప్రభుత్వం ముందరికాళ్లకు బంధం వేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కేంద్రంతో కమోధానైతే అవలంబించినందువల్ల, తాము పోరాటమైతే అవలంబించినందువల్ల గాని ఫలితం ఒక్కటే ఉండబోదని శ్రీ అర్స్ నమ్ముతున్నారు. అయితే తాము కేంద్రంతో పోరుడిగా, దీరుడిగా, శూరుడిగా పోరాడినప్పుడు మించుమని హస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తలంచని నిశ్చయించుకోవడం సరిస్థితిరాహిత్యమని శ్రీ అర్స్ భావిస్తున్నారు. శ్రీ అర్స్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఢిల్లీలో కలుసుకుని తమపై వచ్చిన ఆరోపణలపరిణామంలో తాము అవలంబించిన వైఖరినిగురించి ఆయనకు వివరించారు.

శ్రీ వెంగళరావు మంత్రివర్గం ఆదుపాతధంగా కొనసాగినట్లయితే కేంద్రం జరిపించే న్యాయవిచారణకు తగిన సహకారాలు లభించవని, అందువల్ల మంత్రివర్గాన్ని వర్తరద్దు చేయాలని జనతావాదులు తెస్తున్న ఒత్తిడి కేంద్రం వింటుకూడా లొంగకుండాచూడ వలసి ఉంది. జనతావాదులైతే, జార్‌లో ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ పరిపాలనమన్నంత దని ఎత్తుగడించో తెలుస్తున్నారు. కాంగ్రెసు వారుకూడా ఒకటి రెండు నెలలు మించి తమ ప్రభుత్వాన్ని కేంద్రం లక్షిస్తారంలో ఉంచుతుందనే భరోసాలో లేరు. న్యాయమూర్తి వివరణ సంఘం నివేదికను డిసెంబరు లేదా గడువు పెట్టినందువల్ల అంతలోపలా ఉంచనిస్తారేమో అనుకుంటే అలా జరగకపోవచ్చు అన్న మాటకూడా వుంది.

రాజకీయ పరిశీలకులు, అనుసంధానకర్తలుగా, ఉన్న కేంద్రమంత్రులు ఇద్దరూ ఉన్నట్లు తెలుస్తున్నారు. అందులో ఒకరు ఎన్నికలపూర్వం నుంచి జనతాపక్షపు నాయకులు ఒకరితో సంబంధం కలిగి, మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు సమయం చూసుకుని వచ్చేస్తామని చెప్పినవారు. మరొకరు శ్రీ వెంగళరావు రాజీనామా కేంద్రం ఆ మౌ ది న్ లో వెళ్లిపోదామనుకున్నవారు. మరొకరు తేలే సమయం ఆగ్రహంగా సమయం చూసి ప్రదర్శనం చేయగలనుకున్నవారు. వారు మనుగడా కాక, మరో అవకాశమనుకుని మనుగడకు దూకడానికి ధైర్యం చాలక, ఉన్న చోట ఉండడానికి మనస్తత్వం చిక్కక, లోలోయమూన అవస్థలో బాధపడుతున్నారు. మరికొందరు మంచిక్షణా—చెడుక్షణా ముఖ్యమంత్రిలోనే సమాధానం చేయాలనుకున్నవారు వున్నారు.

మంత్రివర్గంనుంచి రాజీనామా లుచ్చిన రాజకీయ అనుచరులు శనివారం రాజధానిలో సమావేశమై అనాలో చేరడానికి "ఢిల్లీ చలో" అనడానికి సంసిద్ధులవుతున్నారు. కరీంనగర్ జిల్లా వారు కొందరు ప్రదేశ్ కాంగ్రెస్ యువనాయకుల అధ్యక్షతలో తమ భవిష్యత్తుకు కాంగ్రెసులో ఉండాలా—లేదా అని ఆలోచన చేయడానికి శనివారం సమావేశమవుతున్నారు. ఈ ఉభయజిల్లాల కాంగ్రెసు కార్యకర్తల సమావేశ నిర్ణయాలు లుసక్తితో చూడబడుతున్నవి.

తిరుమలలో ముఖ్యమంత్రి విశ్రాంతి

తిరుపతి, మే 21 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శుక్రవారం ఉదయం అక్కడికి వచ్చారు. వెంటనే అక్కడి నుంచి తిరుమల వెళ్లారు. 24వ తేదీ వరకూ ఆయన అక్కడ విశ్రాంతి తీసుకుంటారు.

విజయవాడలో ముఖ్యమంత్రికి కలిసిన శ్రీ ఎం. కృష్ణయ్య, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. రాములు, టి. టి. డి. కార్యనిర్వహణాధికారి శ్రీ రాజగోపాలరావు, అధ్యక్షుడు శ్రీ పి. అన్నారావు, ఇతర అధికారులు, అధికారులు స్వాగతం ఇచ్చారు.

సంబాలులో ఒక గోదాము మండి. ఈ దుర్ఘటి ఇష్టంగా మండిన గోదాము లోపలి తెచ్చి రాసులు పోయటం, బిరిసాలు అయిన వాటిని బస్తాలలో పోయటం చిత్రంలో కూడవచ్చు.

పోలీసువ్యవస్థ సంస్కరణకు కమీషన్ ఏర్పాటు సూచన

న్యూఢిల్లీ, మే 21: దేశమంతటా పోలీసు వ్యవస్థను ఒక క్రమ పద్ధతిలో పెట్టడానికి కేంద్ర పోలీసు కమీషన్ ఏర్పాటు చేయాలని దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్ అభిప్రాయ పడుతున్నారు.

ఐ. పి. ఎస్. ప్రొబేషనర్లు తమను 19 వ లేదీన కలుసుకున్నప్పుడు అయన అట్టి సూచన చేసారు. ఈ కమీషన్‌లో పోలీసు అధికారులేగాక, పోలీసు సర్వీసుకు చెందని ఇతరులు కూడా వుంటారు. దీనివలన వారి అభిప్రాయాలకు కూడా కమీషన్ సిఫార్సులలో స్థానంఉంటుంది. ఈ కమీషన్ అలాగా నివేదిక నిచ్చాకని, దాని సిఫార్సులను అతి స్వల్ప వ్యవధిలోనే అమలు చేయాలని శ్రీ చరణ్‌సింగ్ సూచించారు.

ఎమర్జెన్సీ కాలంలో పోలీసులు జరిపిన అత్యాచారాలు గురించి పెక్కు ఫిర్యాదులు అందాయని, అయితే చాలామంది పోలీసు సిబ్బంది భయంతో మనలేక చేయలేదనిలన్నారు. కొందరు చేసిన పనులవలన పోలీసు శాఖకే చెడ్డ పేరు వచ్చిందన్నారు. బల ప్రయోగం జరుపు కూడదని రాము చెప్పలేం లేదని, అంతేగానికి కూడా ఒక హద్దు వుండాలని స్పష్టం చేసారు. కటిన క్రమ ద్వారా దేశ పరిస్థితులు మెరుగు పరచడానికి ప్రజేషనర్లు తమచేత సయోగిని చేయాలని కోరారు. అసత్యనూడ బోమని శపథం చేసి పోలీసు సర్వీసులో చేరాలని చెప్పారు. పోలీసులందరూ సజాయితీగా వ్యవహరిస్తూ, మంచి పేరు తెచ్చుకుంటే వ్యవహారాలు కూడా పోలీసుల ప్రకటనను విశ్వసిస్తూ వున్నారు.

మరనాగలి, డీసెల్ ఆటోరిక్షాల నిర్మాణం

హైదరాబాదు, మే 21 : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు అనుబంధంగా వున్న ప్రభుత్వ కృషి ఇంజన్స్ లిమిటెడ్‌వారు తక్కువ ఖర్చులో మరనాగలిని, డీసెల్ ఆటోరిక్షాను నిర్మించాలని ఉద్దేశించారు. వాటి నిర్మాణం అభివృద్ధిదశలో ఉన్నదని ఆ సంస్థ పత్రికా ప్రకటనలో తెలిపింది.

పిల్లలకు ప్రాణాపాయమైన వ్యాధులురాకుండాచేసేకృషి

జెనీవా, మే 21 : 1990 నాటికి ప్రపంచంలో పిల్లలకు ప్రాణాపాయకరములైన వ్యాధులు రాకుండా పిల్లలకు మందులివ్వాలని ప్రపంచ ఆరోగ్య సంస్థలోని 150 దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ గురువారం యిక్కడ సమావేశమయింది. లక్ష్యసాధనకు అవసరమైన వాక్సిన్‌లను సేకరించి, పంపిణీ చేసేందుకు యిరోధికంగా చర్యలు తీసుకోవలసిందిగా ఈ సంస్థ సెక్రటేరియట్‌ను సమావేశం కోరింది.

వర్ధమానదేశాలలో 8 కోట్ల మంది పిల్లలు ప్రతి సంవత్సరం జన్మిస్తున్నారని, ధనుర్వాయువు, కోరింత దగ్గు, అమ్మవారు, టి.బి., పోలియో వంటి ప్రాణాపాయకరములైన వ్యాధులు రాకుండా 10 శాతం మంది పిల్లలకు మాత్రమే మందులు యివ్వడం జరుగుతున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. టీకాలు వేసే కార్యక్రమాన్ని కొనసాగించడమా వద్దా అని కొన్ని వర్ధమాన దేశాల ప్రభుత్వాలు సందేహపడుతున్నాయి. కోరింత దగ్గు నివారణకు వేసే టీకాలు పిల్లలకు తరువాత తరువాత హానికరమయినవి కావచ్చునే సందేహమైన బ్రిటన్‌లో వివాదము ప్రారంభమవడమే ఇందుకు కారణము.

కేంద్ర వార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ ఢిల్లీలో ఈ నెల 18వ స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణ సంస్థను ప్రారంభోత్సవం చేశారు.

జోగిపేటలో ఉన్ని స్పిన్నింగు మిల్లు ఏర్పాటుకుసిఫార్సు

సెంగర్, మే 20 : ఈ జిల్లా చేనేత పరిశ్రమాభివృద్ధి సంఘ సమావేశము సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయములో జరిగింది. కలెక్టర్ శ్రీ ఇ. ఎ. ఎస్. శర్మ అధ్యక్షత వహించినారు. శాసనసభ్యులు శ్రీ బాగారెడ్డి, చేనేతశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ప్రభాకరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఉన్ని స్పిన్నింగు మిల్లు ఏర్పాటు చేయాలని దానితో పాటు పారిశ్రామిక పరిశ్రమ యిచ్చు జరుపాలని సమావేశములో నిర్ణయించారు. మెదకు జిల్లాలో చాలా చరకు చేనేత సహకార సంఘాలు మూతబడి ఉన్నాయనీ, వీటిని పునరుద్ధరించి చేనేత పరిశ్రమకులకు పోగోపాధికి తోడ్పడవలెనని, చేనేత పరిశ్రమకులకు ఇప్పు రిబేటు లన్ని పరిశ్రమకు సహకారము గూడ నిర్మించవలెనని తీర్మానించారు.

సిద్దిపేటలో రాలి కటి ంచాలి, సహకారాదు, సిదాజీ సేటులోన్లో సేల్సు డిపోను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వివాహం

హైదరాబాదు, మే 21 : శ్రీ బిట్టి (సోలు కృష్ణమూర్తి కుమారుడు చిరంజీవి రమణ కుమారికీ, శ్రీ నందూరు వెంకటరమణరావు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవర్ధన్ కుమారికి గతరాత్రి ఇక్కడ విద్యానగర్‌లో వివాహం జరిగింది. బంధుమిత్రు లనేకులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

ఆకాశవాణి

ఆదివారం 22-5-77

హైదరాబాదు-ఎ

ఉ 6—10 భక్తిరంజని, సుందరకాండ 6—55 వరంగల్ జిల్లా సమాచార లేఖ 7—15 జానపద గేయాలు 8—30ఎస్.సి. వార్తలు: గానం

సా 12—00, సా 5—15 ఎమ్. రాధ శ్రోతలు: గానం 12—40 కార్మికుల కార్యక్రమం అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ పథకాలు—ఆంధ్రప్రదేశ్ ప్రగతి: ప్రసంగం 1—20 పాట—సంగీత 1—30 రంగవల్లి పురుషులో మాతృత్వం—ప్రసంగం, పిల్లలు కథలు. పాటలు 2—10 బాల విహారం టాప్ పాయింట్—సిరియస్ నాటిక. తెలుగు అనువాదం: జి. సూర్యనారాయణరావు, బృందం కుక్కలు, పాటలు 3—00 భజన—నాటకం.

సా. 5—30 లలిత సంగీతం: పిల్లాక్షి ప్రియదర్శిని, సుమిత్రా ప్రియదర్శిని 7.15 బాల—వాణి 10—00 వార్తలు.

హైదరాబాదు-బి

ఉ. 9—03 గజ్జల అవిల్ హౌస్‌లో మన్ని 9—30 బచ్చా కేలియే 10—00 బసవరాజ రాజ గురు: గానం సిద్ధరాజ్ రాయ్ బృందం: సుందరి నాదన్.

మ. 1—45 హార్మోనియం సంగీత్ 2—00 నీర్మగానం 2—20 పూల్ జడీయా 2—30 బహోరో కేలియే.

రా. 8—05 పర్దా 8—35 సుమన్ సంగీత్ 9—00 గాయన్ వాదన్ 9—30 నైరంగ్.

యువవాణి

ఉ. 7—10కర్ణాటక సంగీతం: వి.భారతి: వీణ 7—55 నవజతి: కీరంకు జీవం పోశాడు రామ్ మోహన్ రాయ్ గురించిన రూపకం, చిత్రసీమ 8—30 గుల్‌దస్తా.

సా. 5—30 కరంబ కార్యక్రమం(ఉర్దూ 6—15 హిందూస్థానీ సంగీతం: సి.హెచ్. శ్రీరామచంద్రమూర్తి: గానం 6—30 పాశ్చాత్య సంగీతం 7—05 నాటిక: చిత్రసీమ, వారంవారం.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని: రామదాసు కీర్తనలు, సన్నుతి గీతాలు 7—15 జానపద గేయాలు 8—30 బొమ్మరిల్లు 9—10 ప్రభావతి గణేశ్: వీణ, డి. రాము హోహాదరావు: మృదంగం

మ 1—30 రంగవల్లి: స్త్రీల కార్యక్రమం 2—10 ఎస్. సి. భామామతి: గానం పి వాగేశ్వరరావు: వయోలిన్, ఎమ్ రాధాకృష్ణ రాజు: మృదంగం 3—00 భజన—నాటకం: రచన: ఆచార్య ఆత్రేయ సమర్పణ: పంగిపృష్ణ కల్చరల్ అసోసియేషన్, విజయవాడ.

సా. 7—15 సంటసీమలు 8—00 యువవాణి: ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్ట్—డాక్యుమెంటరీ రూపకం, సమర్పణ: పి. రామకృష్ణశాస్త్రి. 9—15 అమరవాణి: మురారి ఓప్యం: వి. ఎస్. ఆర్. కీర్తి—ప్రసంగం.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: భగవద్గీత భక్తి కీర్తనలు 6—40 సుభాషితాలు: చెప్పల్లి వెంకట సుబ్బయ్య 7—45 చిత్రాంజలి 8—30 కర్ణాటక సంగీత సభ 9—30 వార్తా బహారి 9—50 పి ఉత్తరాలు.

మ. 12—05 సంగీతమధు 1—00 చిత్రంహారి.

సా. 5—15 చిత్రమాల: గూడవారి 116 నుండి 6—05 స్థానిక ప్రకటనల 6—25 పల్లె ప్రాంతాలు: కోతాల స్వేచ్ఛాత మహిళా మండలి సమర్పించు కదంబ కార్యక్రమం 7—00 వాతావరణం 7—15 పాడి పంటలు: తుంగభద్ర ఆయకట్టు పంటల సరళి, పశువుల్లో గొడ్డుబోతుతనం—జె. రామబాహాదరావుతో పరిచయం 8—00 పెద్దల్ల కులాల వారికి ఉద్యోగావకాశాలు 8—05 రాగరంజని (నిగళా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

ఉ. 7—00 ఇష్టా అమదు: డి. కె. పట్టమ్మాల్: గానం.

మద్రాసు-బి

ఉ. 9—05 ఆట విడుపు.

మ. 1—30 నాటకం (తెలుగు)

రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ సర్వసభ్య సమావేశం

విజయవాడ, మే 21 :

విశ్వ హిందూపరిషత్ రాష్ట్ర విభాగం సర్వసభ్య సమావేశం జూన్ 6వ హైదరాబాదులో జరుగగలదు. ఈ సమావేశానికి ఉత్సాహిగా నిర్వహించాలనుం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ రావాడ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారు. పరిషత్ రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ రామచార్యులు ఈ విషయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ సమావేశానికి ముందు మూడురోజుల పాటు అధ్యాత్మిక, మత, సాంఘిక, వ్యవస్థాగత విషయాలలో అధ్యయన తరగతులు నిర్వహిస్తారు. సుశిక్షితులు, నెరుకలుడిన తరగతుల కార్యకర్తలతో సుమారు 300 మంది ఈ శిక్షణలో పాల్గొంటారు అని ఆయన అన్నారు.

జనతాలో చేరిక

హుస్నాబాదు, మే 20 :

హుస్నాబాదు తాలూకా స్వాతంత్ర్య యోధుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. కె. చంద్రారెడ్డి, ఇస్తుర్లపురం సర్పంచి శ్రీ లోగ నరసయ్య, మరో 30 మంది కార్యకర్తలతో కలిసి జనతాపార్టీని బలపరచాలని నిశ్చయించుకున్నారు. గాంధేయ ఆదర్శాలతో ప్రజాస్వామ్య పద్ధతిన ప్రజల ఆకాంక్షలను జనతా పార్టీ ఒక్కటే తీర్చగలదన్న నిశ్చయానికి వారు వచ్చారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు భవనాలు

కర్నూలు, మే 20 :

జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు భవనాలు నిర్మించే పనిని ప్రభుత్వం దశలవారీగా చేపట్టగలదని గ్రంథాలయాంశాఖ మంత్రి శ్రీ సి.హెచ్. దేవానందరావు గురువారం కర్నూలులో ఎత్తిన వారికి తెలియజేశారు. అక్కడ నిర్మాణంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ భవనం వచ్చే నెలలో పిల్లలకాలు దసుకుంటున్నారు.

భిక్షకవృత్తి, కుష్ఠువ్యాధి నిర్మూలన చర్యలు : ప్రధాని హామీ

తిరుపతి, మే 21 : ముంబాయిలో పారిశుద్ధ్య కార్మికులు మెరుగుపరుచుటానికి, భిక్షగాండ్రవృత్తి నిర్మూలనకూ కుష్ఠువ్యాధి నిర్మూలనకూ అవసరమయిన చర్యలు చేపట్టి వెంటనే అమలు పరచడం కేంద్ర తీసుకోవలసిందని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, రాష్ట్రపతి భవన్ సందర్శనకు వచ్చిన శ్రీ మూడధాక్షి అంతోళియాకు ఉద్యోగానికి హామీనిచ్చారు.

శతాబ్దమైన ప్రతిపాదికపై అటువంటి పరంపరని తీసుకోవడం అవసరమని శ్రీ అల్యాంగార్ ప్రాచీన రేఖి, ప్రధాని తమ సమావేశంలో ఫ్రాంకరిగా హామీ ఇచ్చారు.

కలం - స్నేహితులు

పత్రికా పట్నాలనుండి మిత్రులు (స్త్రీ—పురుషులు)కు పంపబడుతుంది. వివరములకు 25 పైసల స్టాంపు పంపండి.

దేశసేవ కలం—స్నేహితుల సంఘం, పుట్టపర్తి—533248, (తూ.గో. జి.

పుస్తకములు

వాత్సాయన కామ సూత్రాలు పెద్దవి విస్తారమైన మొదటి పెట్టు సుమారు 300 పేజీల గల పుస్తకం బొమ్మలతో వెల రు. 10—పోస్టేజి అదనం జాలజక్సరి బుక్ డిపో, మద్రాసు—1.



డా॥ పి. వి. కె. రావ్, B.A. (సెక్స్ స్పెషలిస్ట్)

వైద్యవిద్యా — వైద్యశాస్త్ర

పాత, ప్రమాదాకర దురభ్యాసాలవల్ల నపుంసకత్వం బలహీనత, శీఘ్రస్కలనం, కళ్లనష్టము, రతిలో బలహీనత, అంగము చిన్నదై వామనికేదనతో కృంగిపోయి ఎన్నోరకాల చికిత్సలు పొంది ఫలితం లభించకపోయి, చికిత్సయే లేదని కొందరు వాదనలు నమ్మి విస్తృపా పెరిగినవారికి విద్యాధికులు. శాస్త్రీయ చికిత్సలో అత్యుత్తమ డిప్లమాల కలిగిన వైద్యులద్వారా ఫలప్రదమైన చికిత్స పొందండి. పోస్టుద్వారా చికిత్స గలదు.

రాయల్ క్లినిక్ - టి. బి. రోడ్, తెనాలి, పిన్: 700

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(ఇంజనీరింగు డిపార్టుమెంటు)

No. 38 PRS/77

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, జోన్ నెం: 1, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సర్దార్ మహల్, చార్‌మినార్, హైదరాబాదు. (ఆం. ప్ర.)

చిల్ గొండరు నోటీసు

No. 2 EE / DB / 77—78 తేది. 13—5—1977

వరుస నెంబరు.	పనిపేరు	రూపాయలు పైమొత్తం	పని పూర్తికి కాలపరిమితి	టెండరు పెట్టుటకు అర్హత.
1.	సాలార్‌జంగ్ మ్యూజియంవద్ద కాలిబాట లక్షై ఆర్. సి. సి. రెయిలింగునుండరూరు చేయుట మరియు నప్పై చేయుట. (2వ పిలుపు).	రు. 1,250	1½ నెలలు	IV వ తరగతి మరియు అపైతరగతి
2.	ఇంటి నెం: 17—8—533 / 168 బాగ్— ఇ— జహనారానుండి వార్డు నెం. 17 వరకు 6" వ్యాసముగల ఎస్. బి. ఎస్ మెయిన్‌ను ఏర్పాటు చేయుట.	200	ఒక నెల	—డిటో—

1. మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదునందు రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండరు 14—6—77 వ తేదీ సాయంత్రం 3.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదు వారిచే అందుకొనబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు తెరవబడును. టెండరుదారుని యొక్క ప్రతినిధులు టెండరు తెరచు సమయమున హాజరు కాగోరినచో అనుమతింపబడెదరు.
2. టెండర్లు అందుకొను నిర్ణీత తేది అసాధారణ సెలవుదినమైనచో, సదరు టెండర్లు ఆ మరునాడు ఇదివరకే నిర్ణయింపబడిన కాలమువరకు అందుకొనబడి, పైన తెలిపిన విధముగా తెరవబడును.
3. ఆసక్తి గల టెండరుదారులు టెండరు నోటీసు వగైరాల యొక్క సెట్టు ఒకటికి అమ్మకపు వెన్నుతో నవ్ రు. 10—30 లు చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నెం. 1, మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదు వారికి దరఖాస్తు చేసినచో వివరమైన టెండరు నోటీసు, స్పెసిఫికేషన్లు మరియు ప్లానులు నిమ్నయి చేయబడును. ఈ నిర్ణీత సొమ్ము స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాద్ వారి పేర మునిసిపల్ కార్పొరేషన్ ఖజానాలో చెల్లింపవలెను. సదరు చలానా టెండరు డాక్యుమెంట్లకై పంపు దరఖాస్తులకు జతపరిచి పంపవలెను. మనియార్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు. ధరావత్తు సొమ్ముగా ఏదైనా షెడ్యూల్డు బ్యాంకు నుండి పొందిన డిమాండు డ్రాఫ్ట్ అంగీకరింపబడును. టెండరు షెడ్యూళ్ళు నమ్మయికొరకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు గాని, లేక సరిపెట్టుటగాని జరుగదు.
4. టెండర్లు డిపార్టుమెంటుచే నమ్మయి చేయబడిన నిర్ణీత ఫారములలో మాత్రమే దాఖలు పరచవలెను. టెండర్లు సీలువేసిన కవర్లలో ఉంచి, కవరు పైభాగమున పైన తెలిపిన పని కొరకు „టెండరు" మరియు తెరచు తేది వ్రాయవలెను.
5. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నెం. 1 మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదువారి కార్యాలయమునకు 7—6—77 తేదీకి మించకుండా చేరవలెను. ఆ తేదీ తరువాత అందుకొనబడిన దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నెం. 1, మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాద్ వారి యొక్క డ్రాయింగ్ బ్రాంచి యందు 11—6—77 నుండి 13—6—77 వ తేదీ వరకు ఆఫీసు పని వేళలలో అమ్మకమునకు లభింపగలవు.
6. ఆసక్తిగల టెండరుదారులుపై తెలిపిన, ధరావత్తు సొమ్మును టెండరు నోటీసులో తెలిపిన విధముగా చెల్లించి, చలానాను టెండరునకు తప్పక జతపరిచి పంపవలెను. చెక్కులుగానీ, లాళ్ళకములుగానీ అందుకొనబడవు. ధరావత్తు సొమ్ము చెల్లింపుయొక్క చలాను లేక డ్రాఫ్టు నెంబరు కవరు పై భాగమున తప్పక వ్రాయవలెను. పై విధమైన సమాచారము లేకుండా అందుకొనబడిన టెండర్లు నిరాకరింపబడును.
7. 5, 6, షరతులను అనుసరించని టెండర్లు అర్హతమగా నిరాకరింపబడును.
8. విజయము పొందిన టెండరుదారుల యొక్క బిల్డింగ్ బిల్లునుండి కంట్రాక్టు విలువలో 7 శాతం సొమ్ము దరిమిలా సెక్యూరిటీ డిపాజిటుగా తీసుకొనబడును.
9. మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదులో నూతన నిబంధనల ప్రకారం గతంలో రిజిస్టరుకాని టెండరుదారులు, అవసరమైన లాంచనములను పూర్తిచేసి నిర్ణయింపబడిన మొత్తమును చెల్లించి, టెండరు డాక్యుమెంట్ల కొనుగోలుకు ముందుగా తమ పేర్లను రిజిస్టరు చేయించుకొనవలెను.
10. ఏ కారణములను తెలుపకుండా ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారమును స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదు వారు రిజర్వు చేసుకొని ఉన్నారు.
11. టెండరుదారులు గతంలో తమకు ఇటువంటి పనులను నిర్వహించుటలో గల అనుభవమును తెలుపవలెను.
12. షెడ్యూలులో టెండరుదారులు మొత్తపు సొమ్ముతోపాటు ప్రతి పనుమునకు వారి యొక్క రేట్లను అక్షరములలో మరియు అంకెలలో తెలుపవలెను.
13. పని యొక్క పరిమాణము మరియు టెండర్లు తెరిచినప్పుడు జి.ఓ. ఎం. ఎస్. నెం. 451, తేది 6—6—1970 (క్లాజు 6) ప్రకారం టెండరుదారులు టెండర్లను పరిశీలించుటకుగాను 5 శాతం నుండి 10 శాతం వరకు అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌కై బిత్తిడిచేయుటకై టెండర్లను అంగీకరించు అధికారికి పూర్తిహక్కుగలదు.

(సం) డి. లక్ష్మణరావు,
బి. ఇ., ఎం. ఇ. (సి. హెచ్.)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోన్ నెం. 1,
మునిసిపల్ కార్పొరేషన్ అప్ హైదరాబాదు.

దక్షిణభారతహిందీ ప్రచారక్‌సభ, మద్రాసు—17

మద్రాసు, అనపర్తి, విజయవాడ, తెనాలి, తిరువిశాఖపట్నంలోని మా హిందీ ప్రచారక్ విద్యాలయములలో ఈ క్రింది ఉద్యోగాలకుగాను, సం. 5 లు పెట్టించి క్రింది వంతెకు వారుని నుండి పొందిన నిర్ణీత ఫారములలో పూరించి 31.5.77, తేదీన లోగా అందునట్లు కోరబడు నున్నది.

క్రమసం.	ఉద్యోగం పేరు	ఖాళీలు	అర్హతలు	జీతం స్కేలు
1.	ప్రధానాధ్యాపక	5	ఎం.ఏ.[హిందీ]ఎం.ఎడిటెక ఎం.ఏ.[హిందీ],బి.ఎడి మరియు రీ సంవత్సరపు అనుభవంతో	రు. 475—25—650—30—800
2.	హెడ్ టీచర్	5	—డిటో— 2 సంవత్సరపు అనుభవంతో	రు.325—15—550
3.	టీచర్	5	ఎం.ఏ.[హిందీ],బి.ఎడి	రు.250—10—270

మరియు పథ నిబంధనలు మరియు డి. ఏ.

వి. ఆంజనేయశర్మ,
జనరల్ సెక్రటరీ, డి. బి. హిందీ ప్రచారసభ, మద్రాసు—17.

మార్కాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మార్కాపురం మునిసిపాలిటీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వారికి మార్కాపురంనకు చెందిన పనులకు సీలువేయబడిన టెండర్లు 6.6.77 తేదీ సాయంత్రము 4 గంటల వరకు కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రము 4.30 గంటలకు అన్నిటికి హాజరైన టెండరు దారుల ఒక్క వారి యేంటర్లు సమక్షమున కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అధికారులు పొందిన వారిచేగాని తెరువబడును.

టెండరు షరతులు మరియు టెండరు నెమ్మయిన్ మార్కాపురం మునిసిపల్ ఆఫీసు పనివేళలో పొందవచ్చును. సదరు పనులపై దాఖలబడిన టెండరు ధరావత్తు సొమ్ము, టెండరు నెమ్మయిలు తే.4.6.77 సాయంత్రము 5 గంటలలోపు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రసీదు పొందవలెను. ధరావత్తు కట్టని టెండర్లు నిర్మలేవు. టెండరు నెమ్మయిల ఖరీదు ఎట్టి పరిస్థితులలో వాపసు యివ్వబడదు. మిగతా నెమ్మయిలు ఆఫీసుపనివేళలు కాలములో ఆఫీసు పేషేజరుగారిని అడిగి తెలుసుకొనవచ్చును. టెండరు టెండర్లు ఆమోదించుటకు లేక నిరాకరించుటకు కమిషనర్ వారికి అధికారము కలదు. టెండరు దారులు సదరు టెండర్లు పరిశీలించబడు వరకు వేచియుండవలెను.

క్రమసం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావత్తు సొమ్ము	టెండరు నెమ్మయిల ఖరీదు
1.	మే వార్డులోవున్న నందుకు సిమెంటు రోడ్డు వేయుటకు ఎమ్.నాథర్ ఇంటి వద్ద నుండి గవర్నమెంటు హాస్పటల్ రోడ్డు వరకు.	రూ 6920	రూ 550	రూ 5
2.	రెవార్డులోవున్న నంద ఈ సిమెంటు రోడ్డు వేయుటకు శ్రీ కనిగిరి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుండి జి జాజి రోడ్డు కూడలి వరకు.	4725	240	5
3.	4వ వార్డులోవున్న పి. కేవులు ఇంటివద్ద నుండి బాదాల్ల ఇంటివరకుగలనందులో సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయు

వాణిజ్యం

8 మెయిన్‌రోడ్‌లో వాక్సు మ్యూజియం ప్రక్కన కొత్తగా ప్రారంభించిన అత్యాధునిక సౌకర్యాలతో మోడర్న్ సెలూన్ & బ్యూటీ పార్లర్ ప్రారంభం.
Gemini Nursery. Madras.35.

ఫ్యాషన్ మరియు మోడర్న్ శిక్షణ కొరకు



హస్త ప్రయోగం, అంగము తక్కువై అవయవ లోపముండు అరుంధతి, తక్కువ వత్తము, వత్తుండనక్కరము, హస్తమైథున, వత్తు వాళ్ళుండుట, తోళ్ళ ద్వారా మూత్రాశయం తయారుచేయబడును. పురుషసంబంధమైన సమస్యలు, మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రుజు.

ఉపవన ఫార్మసీ
ఆర్ కె ఉపవన్ కుమార్
ఆయుర్వేద వైద్యులు మద్రాసు-17

ఖరీఫ్ జొన్నపంట కనీస దిగుబడికి పైలట్ ప్రాజక్టు

హైదరాబాదు, మే 21: నిర్దిష్టప్రాంతాలలో వ్యవసాయ పెట్టుబడులు, సాంకేతిక సేవలు సమీకృత పరచడం ద్వారా 1977 ఖరీఫ్ జొన్నపంట అధికంచేయడానికి వ్యవసాయ శాఖ ఒక క్రొత్త పథకం ప్రవేశపెట్టనున్నది. కనీసపు దిగుబడికి హామీనిచ్చే పైలట్ ప్రాజక్టుగా దీనిని వ్యవహరిస్తున్నారు.

కర్నూలు, మహబూబ్‌నగరు జిల్లాలలో రెండేసి చోట్ల, హైదరాబాదులో ఒకచోట, ఆదిలాబాదులో మూడుచోట్ల, ఖమ్మంజిల్లాలో మూడుచోట్ల ఈ పథకం అమలు జరుపుతారు. వరంగల్లులో ఒక బ్లాక్‌లోను, ఖమ్మం జిల్లాలో మూడు బ్లాక్‌లలోను ఇందుకు ఎంపిక చేసివున్నారు.

పైలట్ ప్రాజక్టు ప్రాంతాలలోఅందు బాటులో వున్న భూమిలోనే వీలయినంత త్వరగా జొన్న పండిస్తారు. రైతులందరినీ ఈ పథకం క్రిందకు చేర్చుతారు. అందరూ ఒకేరకం జొన్న పండించవలసి వుంటుంది.

సీజనుకు ముందుగానే వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్లు అయా ప్రాంతాలను ఎంపిక చేస్తారు. సరాంలో ఎరువులు, నిత్య నాలు, పెట్టుబడి,క్రిమి సంహారక మందులు సమకూరుస్తారు. మొక్కలను చీడ, తెగుళ్ళ నిరోధించే నిర్బంధ చర్యలు జరుగుతాయి. దున్ను, పన్నకారు రైతులనుపట్టీలు ఇచ్చిన సందర్భాలలో ఈ ప్రాజక్టుల అమలు ద్వారా పూర్తి ప్రయోజనం పొందగలిగేటట్లు తర్ఫీదు పరిస్తారు. హెక్టారుకు 20 క్వింటాల్స్ దిగుబడి వుంటుందని రైతులకు వారు హామీ ఇస్తారు. అయితే వ్యవసాయశాఖ సలహాలను పాటిస్తేనే ఇది సాధ్యం.

జిల్లా, బ్లాక్, గ్రామ స్థాయిలలో సహకార సంఘాలతోనూ శాఖలతో సమన్వయం సాధించబడుతుంది. ఇందుకు కమిటీలను కూడా డిప్యూటీ డైరెక్టర్లు ఏర్పాటుచేస్తారు. ప్రాజక్టులను ఆసిస్టెంటు డైరెక్టర్లకు అప్పగిస్తారు. విస్తరణ సిబ్బంది ప్రాజక్టు అమలుకు బాధ్యత వహించవలసి వుంటుంది. రైతులకు ఇచ్చే శిక్షణలో ప్రాతికల పద్ధతులు గురించి నొక్కి చెప్పడం జరుగుతుంది. ప్రవీణులు వచ్చి రెండురోజుల పాటు ఈ శిక్షణ నిర్వహిస్తారు.

కెనడాలో భారత హైకమీషనరు శ్రీ మహబూబ్ అహమ్మద్ ఇటీవల ఆ దేశపు గవర్నర్ జనరల్ శ్రీ జార్జ్ రెజెల్‌కు తమ నియామక పత్రాలను అందజేసిన దృశ్యం.

పోలింగు జరిగేరోజులలో మద్యనిషేధం: తమిళనాడు ప్రభుత్వ విజ్ఞప్తి

మద్రాసు, మే 21: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా జరుగు పొరుగు రాష్ట్రాలైన కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాలలో పోలింగ్ జరిగే రెండు రోజులు మద్యపాన నిషేధం అమలు జరపాలని తమిళనాడు ప్రభుత్వం కోరింది.

తమిళనాడులో పోలింగ్ జూన్ 12, 14 తేదీలలో జరుగుతుంది.

ఆముదం ఎగుమతి నిషేధం రద్దు

న్యూఢిల్లీ, మే 21: ఆముదపు నూనె ఎగుమతుల నిషేధాన్ని ప్రభుత్వం తొలగించింది. ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా ఎగుమతి చేస్తారు.

తప్పక చూడండి!
విజయవాడ - అలంకార్
వైజాగ్ - సంగీత్(ఏ.సి)
ఫతిరోజూ మధ్యాహ్నం 12గం.ల
ప్రత్యేక ఆటలు మాత్రమే!

భామా కలాపం
—ముదా ఫిలింస్ రిలీజ
రీడర్: మెహబూబ్ ఏంటర్‌ప్రైజస్

పురజనులకొరకై
నేడే విడుదల
విజయవాడ - కనకదుర్గాలో
[ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు]
వయసు పెరిగినా మనసు పెరగని ఒక యువతి అసాధారణ గాథ
జయబాధురి నటించిన

రాజశ్రీ ప్రొడక్షన్స్
"ఉపహార్"
ఈస్ట్‌మన్ కలర్
రాజశ్రీ ఫిల్మ్స్ [ప్రై] లిమిటెడ్ రిలీజ

స్వయంశక్తితో కోరికలు సాధించుకోవాలి: గుమాస్తాలకు శ్రీవాసుదేవ్ ఉద్బోధ

నిజామాబాద్, మే 19: స్థానిక గుమాస్తా సంఘ 8వ వార్షిక మహాసభ గోకుల్ భవన్ ఆవరణలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఆల్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వాసుదేవ్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయటంతో కార్యక్రమాలు ప్రారంభమైనవి. సంఘాధ్యక్షుడు శ్రీ బి. వర్మయ్య స్వాగతం చెప్తూ దుకాణ ఉద్యోగులు దయ్యకమిత్యాన్ని చేకూర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. యెల్లయ్య 1976—77 సంవత్సర నివేదికను ప్రవేశ పెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కోశాధికారి శ్రీ కె. కిష్టయ్య సంవత్సర ఆదాయాల నివేదిక సమర్పించగా సభ ఆమోదించింది.

శ్రీ వాసుదేవ్ గుమాస్తాలు చట్టాలపై ఆధారపడక తమ స్వయం శక్తితో కోరికలు సాధించుకొను మార్గాలను చేపట్టాలి లేకుండా పన్నుస్థ హక్కులు గమనించి జాగ్రత్తపడాలని ఉద్బోధించారు. సాగిట్టు కున్న గ్రాట్యూటీని స్వశక్తి, స్వయం కృషి వల్ల నలుగు సంవత్సరాల తరువాత సాధించ గలిగినామని దీని లాభం లక్షల సంఖ్యలో ఉన్న గుమాస్తాలు పొందుతారని అన్నారు.

నిజామాబాద్ ఆల్ షాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర్లు, రైస్ అండ్ ఆయిల్ మిల్లుల గుమాస్తా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గంగారెడ్డి, సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ కె. హనుమాన్లు, శ్రీ జి. నారాయణ, ఉపకార్యదర్శి శ్రీ పై. సర్వయ్య ముదిరాజ తదితరులు గుమాస్తాల సమస్యల గురించి మాట్లాడారు.

తీర్మానాలు

ఈ దిగువ తీర్మానములు చేశారు:—

గ్రాట్యూటీ నిబంధనలు కల్పించే బిల్లులో అనేక లోపాలున్నందున తిరిగి సవరించి షాపు చట్టంతో 40వ నిబంధనను తిరిగి సవరించాలని కోరడమైనది.

గాంధీగంజి, కొత్తగంజిలలో రాత్రి 10 గంటలవరకు గుమాస్తాలు పని చేయవలసి వస్తోందనీ,రాత్రి 8—30 వరకే వ్యాపారం చేయాలని నిబంధన ఉన్నప్పటికీ వ్యవసాయ మార్కెట్ అధికారులు తాని కార్మిక శాఖ అధికారులు గాని చర్యలు తీసుకోవడ లేదని గట్టి చర్యలు తీసుకుని అమలు చేయించాలని కోరడమైనది.

షాపు చట్ట నిబంధనల అమలుకు రాష్ట్రంలోని డ్యూటీ లేబర్ కమీషనర్ల స్థాయిలో సలహా సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడమైంది.

వాడుకోలేని సెలవుకు లెక్కించి చెల్లించే పద్ధతి కల్పించాలని, చట్ట నిబంధనల అమలుకు తాలూకా స్థాయిలో లేబర్ ఇన్‌స్పెక్టర్ల నియామకం జరుగాలనీ, వండుగ సెలవులను అమలు జరిపించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో గుమాస్తాల సంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించాలనీ, సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్క దుకాణ ఉద్యోగికి పదవ పాయింటు కల్పిస్తూ బోనస్, ప్రావిడెంట్ ఫండ్, ఆరోగ్య జీవిత బీమా పథకాల తాలూకు కేంద్ర చట్టాలలో సవరణలు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడమయింది.

లేబర్ కోర్టులో పేరుకుపోయి కేసులున్నందున సంవత్సరాల తరబడి పరిష్కారం కావడం లేదు కనుక అడిషనల్ పారిశ్రామిక కోర్టుకు కొన్ని కేసులను బదలీ చేసి లేబర్ కోర్టులో సత్వరి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరడమైంది.

కొత్తగా ఎన్నికైన ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. విఠల్ అభివందనాలు తెలిపారు.

ఎన్నికలు

అధ్యక్ష, ప్రధానకార్యదర్శి పదవులకు రహస్య బాలెట్ ద్వారా ఎన్నికలు జరిగాయి. ఇక్కడి గుమాస్తా సంఘ చరిత్రలో ఇట్లా జరగటం ఇదే మొదలు.

శ్రీ బి. వర్మయ్య అధ్యక్షునిగా, శ్రీ ఎ. విఠల్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీ కె. కిష్టయ్య కోశాధికారిగా పోటీ లేకుండా ఎన్నికైనారు. తిరుగు వారిని నామినేట్ చేయుట మయింది. శ్రీ కె. హనుమాండ్లు, శ్రీ జి. నారాయణ ఉపాధ్యక్షులు, శ్రీ పై. సర్వయ్య ముదిరాజ, శ్రీ ఎం. గంగాధర్, ఉపకార్యదర్శులు, గౌరవ సలహాదార్లు శ్రీయుతులు పి. రాంరెడ్డి, వి. శంకర్.

కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు డి. పాయన్న, ఎస్. పెద్దలింగం, కె. గంగాధర్, జి. భూమయ్య, జి. ఒదన్న, ఎస్. భూమయ్య, వి. ముత్యాలు, జి. రాములు, ఎం. నారాయణ, భోజరాం, ఎం. శంకర్, జి. నమోరాం, జి. హీరాంజాన్సియర్ ఈ. రాందేవ్.

రాష్ట్రాలపట్ల కేంద్రం నిష్పాక్షిక వైఖరి: ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మే 21: రాష్ట్రాలతో మరిన్ని విభేదాలు తలెత్తకుండా చేయడానికి కేంద్రం సంబంధాలు వ్యాయంగాను, నిష్పక్షికంగాను ఉండాలని, కేంద్రరాష్ట్రాల సంబంధాలలో పార్టీల ప్రమేయ, అధికారాలని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

కేరళ హోమ్ మంత్రి శ్రీ కె. ఎం. మణి ప్రధానమంత్రిని కలుసుకున్నప్పుడు శ్రీ దేశాయ్ పై విధంగా చెప్పినట్లు శ్రీ మణి తెలిపారు. కేంద్రంతో సమాధ్యాన సంబంధాలను రాష్ట్ర ప్రభుత్వం పాంచిన్నట్లు, వారికి తెలిపినట్లుగా ఆయన చెప్పారు.

అత్యవసర పరిస్థితి కాలంలో పోరీసులు అదుపులోనికి తీసుకున్న అనంతరం అంతర్ధానమయ్యారన్న యువకుల ఉదంతాలకు సంబంధించి నిర్దుష్టమైన ఆరోపణపై దర్యాప్తు జరిపేందుకు కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. విశ్వనాథ అయ్యర్ నియామకంపై రాష్ట్ర ఏతి ఆమోదాన్ని గురించి తాను న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్‌తోకూడా చర్చలు జరిపినట్లు శ్రీ మణి వెల్లడించారు. ఈ వ్యవహారం వారి పరిశీలనలో ఉన్నదని, తాత్కాలిక రాష్ట్రపతి అనుమతి త్వరలోనే లభించగలదని ఆయన అన్నారు.

పాతనాయకులపై మాజీమంత్రి ఫిర్యాదు

న్యూఢిల్లీ, మే 21: అప్రతిష్ఠ పాలైన పూర్వపు నాయకత్వం పట్టుమంచి కాంగ్రెస్‌ను తప్పించవలసిందిగా పార్టీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌నాయర్‌రెడ్డికి మాజీకేంద్రమంత్రి శ్రీరాజ బహదూర్ విజ్ఞప్తి చేశారు.

వీరు తమను తాము రక్షించుకోడానికి పార్టీని దుర్వినియోగంచేయాలని చూస్తున్నారని ఆయన వ్రాశారు.

వ్యక్తి అరాధనను తగ్గించి సమష్టినాయకత్వానికి ప్రాధాన్యం ఛత్రపతిగా పార్టీని పరిశుద్ధపరచాలిందిగా ఆయన కోరారు.

మృగయా చిత్రానికి పన్ను విమోచనం

విజయవాడ, మే 20: ప్రసిద్ధ ఫిలిం డైరెక్టరు శ్రీ మృణాల్‌సేన్ డైరెక్టు చేసిన 'మృగయా' అనే హిందీ చిత్రానికి ఆంధ్ర ప్రభుత్వం పన్నుమంచి మినహాయింపు ఇచ్చింది. ఈ చిత్రప్రదర్శనలకు టిక్కెట్టు రూపాయికి మించకుండా వుండారి. ఈ ఫిలిం చాలా మన్నలు పొందింది.

అరుణాచల్ కాంగ్రెస్ జనతా పార్టీ విలీనానికి నిర్ణయం

ఐటానగర్, మే 21: అరుణాచల్‌తో అధికారంలో వున్న కాంగ్రెసుపార్టి జనతా పార్టీలో విలీనం అవాలని నిర్ణయించింది.

విచారణ సంఘాన్ని వేస్తూ అర్సు చర్య: కేంద్రం విస్మయం

న్యూఢిల్లీ, మే 21: అత్యవసర, తదనంతర పరిణామాలలో కీలకమైన పాత్ర వహించిన మాజీ ముఖ్యమంత్రులు శ్రీ సి. నిజలింగప్ప, శ్రీ వీరేంద్రపాటిల్‌లపై ఆరోపణలను గూర్చి దర్యాప్తు జరిపేందుకు ప్రత్యేక విచారణ సంఘాన్ని నియమించి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ తైకొన్న నిర్ణయం కేంద్రానికి ఆశ్చర్యం కలిగించినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి చర్య ఆమోదయోగ్యమైనదనీ, తాను లేదా ఎవరో పదవి నిర్వహించే అధికారిని నిందించడం కాయిదాకాదనీ అర్స్ అభిప్రాయపడినట్లు అన్నారు.

శ్రీ అర్సు, ఆయన సహచరులు అధికారం దుర్వినియోగం చేశారని సమస్యలు రాకుండా ఉండడానికి మాజీ ముఖ్యమంత్రులను కూడా విచారణ పరిధిలోకి తీసుకు రావడం జరిగింది.

ప్రజలకు ముఖ్యమైన సమస్యాన్ని గూర్చి దర్యాప్తు జరగడానికి అలానా విచారణ సంఘాలను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు వుంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్ర జాబితాలోని అంశాలకు, ఉమ్మడి జాబితాలోని అంశాలకు సంబంధించి అయినా విచారణ సంఘాలను నియమించమనీ కోరారు న్యాయశాస్త్ర నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

తన అధికార పరిధిలో ఉన్న అంశాలను సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ చర్య తీసుకున్నప్పుడు మరో పాటీ సంఘాన్ని నియమించి అవకాశం కేంద్రానికి వుందనీ కూడా వీరు అంటున్నారు.

(శ్రీ అర్సు తీసుకున్న చర్యలో ఇమిడి వున్న సమస్యలను సమస్యను పరిష్కరించడానికి ఏవిధ న్యాయాలను పరిష్కరించడానికి కేంద్రం కొద్దిరోజులలో పరిశీలించగలదని భావిస్తున్నారు.

సిద్ధిపేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

సిద్ధిపేట, మే 18: ఇక్కడి హౌయిస్ పూర్ వాడలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుంచి 13 వరకు వైభవముగా జరిగినవి. వేలాది భక్తులు స్వామివారి దర్శనము చేసుకుని తీర్థ ప్రసాదములు తీసుకున్నారు. ఈ ఉత్సవ సందర్భమున దేవాలయమును విద్యుద్దీపములతో అలంకరించారు. స్వామివారికి సహస్రనామార్చనలు, ఎదురుకోలు, నిత్యహోమం అభిషేకములు జరిపినారు. పద్మశ్రీ రామభక్త మండలి భజనలు జరిపిరి. రామునిపట్ల కె. శంకర్ సన్నాయి సేవా అల్లారి ఏకపాత్రాభినయము శ్రీ మేముగంటి సత్యంచారుల పద్యపఠనం గానంతారు. శ్రీ పద్మనాభ భజన మండలివారు పార్వతి కల్యాణము భాగవత ప్రదర్శన మిచ్చారు. శ్రీయుతులు ఉమ్మల నీళ్ళనాథం రుక్మిణి కల్యాణము, శ్రీమతి డి. విజయలక్ష్మి శ్రీనివాస కల్యాణం, హరికథా కాలక్షేపము జరిగినవి.

ఈ ఉత్సవముల సందర్భమున శ్రీ నేమిగంటి నరసింహార్యులని శిల్పకళాకారుడు శ్రీ బాలరత్నంని దేవస్థానంవారు సన్మానించారు. (స్వ.వి.)

అబ్దుల్ కయూమ్ ఖాన్ విడుదల

ఇస్లామాబాద్, మే 21: పాక్ ప్రధాని భుట్టో గురువారంనాడు ప్రతిపక్ష నాయకులలో ఒకరైన సర్దార్ అబ్దుల్ కయూంఖాన్‌ను విడుదల చేయించారు.

ఈ చర్య ప్రతిపక్షాల వారిని అనుసంధించటానికి ఉద్దేశించబడి వుంటుందని అనుకొంటున్నారు. సర్దార్ కయూమ్‌ఖాన్ పూర్వం ఆక్రమిత కశ్మీర్ అధ్యక్షుడుగా వుండేవారు. విడుదల అయిన వెంటనే ఆయన కరాచీ వెళ్లారు.

శ్రీ భుట్టో మంత్రి ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు మౌలానా మఫ్తీని మహమూద్‌ను కలుసుకొని సుమారు 90 నిమిషాలు మాట్లాడారు. ఈ సమావేశం సింధ్ కారాగార శిబిరంలోనే జరిగింది. ప్రతిపక్షనాయకులంతా ఈ శిబిరంలోనే వున్నట్లు తెలిసింది.

మంత్రి పరిణామ మేమంటే ఒకప్పుడు శ్రీ భుట్టోకు సన్నిహితుడుగా వుండి వంజాబు గవర్నరుగా పనిచేసి తర్వాత ప్రతిపక్షంలో చేరిన శ్రీ ఘులామ్ ముస్తఫాఖాన్ ప్రతిపక్షానికి రాజీనామా ఇచ్చారు.









Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Eashee Bagh, Hyderabad-29 Editor S. Radha Krishna Phones 24592, 25867.

మే 26 ఉదయం తొలి విడుదల